RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 73 | బుధవారం, ఏప్రిల్ 17, 2024 | పేజీలు : 4

### యూపిఎస్సి సివిల్స్ ఫలితాలు విడుదల

యూ పి ఎస్ సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సివిల్స్-2023 ఫలితాలు విడుదలయ్యాయి. యూ పి ఎస్ సి ప్రిలిమ్స్, మెయిన్స్ లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి మంగళవారం తుది ఫలితాలు విడుదల చేశారు. ఈ పరీక్షలో మొత్తం 1143 ఖాళీలకు గాను 1016 మందిని యూపిఎస్సి ఎంపిక చేసింది. ఎంపికైనన అభ్యర్థుల వివరాలను అధికారిక వెబ్ సైట్ లో పిడిఎఫ్ ఫార్మాట్ లో అందుబాటులో ఉంచింది. ఈ ఫలితాల్లో ఆదిత్య శ్రీవాత్సవ మొదటి ర్యాంక్ సాధించగా.. అనిమేశ్ ప్రధాన్‌కు రెండో ర్యాంక్, దోనూరు అనన్యారెడ్డికి మూడో ర్యాంక్, పీకే సిద్దార్థ్ రామ్ కుమార్ కు నాలుగో ర్యాంకు, రుహనీకి ఐదో ర్యాంకు వచ్చాయి. ఉద్యోగాలకు ఎంపికైన వారిలో జనరల్ కేటగిరిలో 347, ఈడబ్ల్యూఎస్ 115, ఓబీసీ 303, ఎస్సీ 165, ఎస్టీ 86 మంది ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కేంద్ర మాజీ మంత్రులు



హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీకి వరుసషాక్‌లు తగులుతున్నాయి. పలువురు బిఆర్ఎస్‌కు చెందిన కీలక నేతలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరగా పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపిలు కాంగ్రెస్ కండువా సైతం కప్పుకున్నారు.
తాజాగా బిఆర్ఎస్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి, మాజీ మంత్రి రాజేశ్వర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి సిఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి ఆదిలాబాద్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కాంగ్రెస్ నాయకుడు ఈరవత్రి అనిల్‌లు పాల్గొన్నారు.

## 'నా పేరు కేజ్రీవాల్... నేను ఉగ్రవాదిని కాదు'

ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలు ఎదుర్కొని తిహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రజలకు ఓ సందేశం పంపారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్ సింగ్ పేర్కొన్నారు. ఢిల్లీలో సంజయ్ మీడియాతో మాట్లాడారు. 'నా పేరు అరవింద్ కేజ్రీవాల్ అని, నేను ఉగ్రవాదిని కాదు అని', కేజ్రీవాల్ సందేశాన్ని పంపారని వివరించారు. కేజ్రీవాల్ మనోభావాలను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తుందని, కేజ్రీవాల్‌ను ఎంత విచ్ఛిన్నం చేస్తే అంతే బలంగా పైకి లేస్తారని హెచ్చరించారు. కేజ్రీవాల్‌పై బిజెపి వ్యవహరిస్తున్న తీరు సరికాదని సంజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం కేజ్రీవాల్‌తో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సింగ్ సమావేశమైనప్పుడు ఆయనపై బిజెపి ఎంత ద్వేషించిందో తెలుస్తుందన్నారు. జడ్ ప్లస్ భద్రత కలిగి ఉన్న భగవంత్ మాన్ కూడా కేజ్రీవాల్‌ను గాజు అద్దం వెనుక నుంచి కలుసుకునేలా చేశారని సంజయ్ సింగ్ దుయ్యబట్టారు. ఇది ప్రధాని నరేంద్ర మోడీ సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. ఎలక్టోరల్ బాండ్ చట్ట విరుద్ధమని సుప్రీం కోర్టు చెప్పినప్పటికి, ఓ ఇంటర్వ్యూలో ఎలక్టోరల్ బాండ్ స్కీమును సమర్థించారని, దీంతో ఆయన సుప్రీం కోర్టు అవమానించడమేనని, వెంటనే అత్యున్నత న్యాయస్థానం, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.




## సుప్రీం కోర్టులో చేతులు జోడించి... క్షమాపణలు చెప్పిన రాందేవ్ బాబా

న్యూఢిల్లీ: ప్రజలను తప్పుదారి పట్టించే విధమైన వాణిజ్య ప్రకటనలను ప్రచురించినందుకు కోర్టు ధిక్కరణ చర్యలను ఎదుర్కొంటున్న పతంజలి ఆయుర్వేద సహ వ్యవస్థాపకులు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ మంగళవారం సుప్రీంకోర్టులో వ్యక్తిగతంగా హాజరై చేతులు జోడించి బేషరతు క్షమాపణలు కోరారు. అయితే వారి క్షమాపణలను పరిశీలించడానికి అంగీకరించిన సుప్రీంకోర్టు వారిపై కేసును పూర్తిగా కొట్టివేయలేదని స్పష్టం చేసింది. బేషరతుగా క్షమాపణలు చెబుతూ వారిద్దరూ దాఖలు చేసిన అఫిడవిట్లను ఏప్రిల్ 10న తోసిపుచ్చిన జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అహ్సానుద్ద 2ఈన్ అమానుల్లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తదుపరి కార్యాచరణను నిర్ణయించడానికి ఏప్రిల్ 23న తిరిగి వారిద్దరూ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని మంగళవారం ఆదేశించింది. మిమల్ని క్షమిస్తామని మేము చెప్పడం లేదు. మీ క్షమాపణ గురించి మేము ఆలోచిస్తాము. ఏం జరుగుతోందో తెలియనంత అమాయకులేం కాదు మీరు అంటూ రాందేవ్, ఆచార్య బాలకృష్ణలను ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది. తమ తరఫున జరిగిన తప్పులను మన్నించాలని వారిద్దరూ కోర్టును చేతులు జోడించి వేడుకున్నారు. కాగా..వార్తాపత్రికలలో బహిరంగ క్షమాపణను వారిద్దరూ ప్రచురిస్తారని బాబా రాందేవ్, బాలకృష్ణల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. అయితే తమ నిజాయితీని నిరూపించుకోవడానికి బహిరంగ క్షమాపణను ప్రచురిస్తారా లేక మరేదైనా మార్గాన్ని చూసుకుంటారా అన్నది



వారిద్దరికే వదిలిపెడుతున్నట్లు న్యాయమూర్తులు తెలిపారు.
వారిని క్షమించి వదిలిపెట్టామని అనుకోవద్దు..ఏం చేయాలో ఆలోచించి నిర్ణయిస్తాం అంటూ రోహత్గీకి న్యాయమూర్తులు తెలిపారు. ఈ సందర్భంగా బాబా రాందేవ్ తన వాదనను వినిపించేందుకు ప్రయత్నిస్తూ పతంజలి ఆయుర్వేద చాలా పరిశోధనలు చేసిందని చెప్పగా న్యాయమూర్తులు దీనికి స్పందిస్తూ అల్లోపతిని కాని మరే వైద్య విధానాన్ని కాని కించపరిచే హక్కు రాందేవ్‌కు లేదని స్పష్టం చేశారు.

## లారెన్స్ బిష్ణోయిని... అంతం చేస్తాం - ఏక్‌నాథ్ షిండే

### సల్మాన్ ఇంటి వద్ద కాల్పులు జరిపిన నిందితులు అరెస్టు



ముంబయి: మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మంగళవారం మధ్యాహ్నం ముంబయి బాంద్రాలో నటుడు సల్మాన్ ఖాన్‌ను ఆయన నివాసంలో కలిశారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా నటుని ఇంటి వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పేందుకు సల్మాన్ ఖాన్ బయటకు వచ్చి ఆయనను తన ఇంటిలోకి తీసుకువెళ్లారు. అక్కడ షిండే సల్మాన్ తండ్రి, ప్రముఖ స్క్రీన్‌ప్లే రచయిత సలీమ్ ఖాన్‌ను, రాజకీయ నాయకుడు బాబా సిద్ధిఖిని, ఆయన కుమారుడు జీషన్‌ను కలుసుకున్నారు. సల్మాన్ నివాసం వెలుపల విలేకరులతో షిండే మాట్లాడుతూ, 'ప్రభుత్వం మీతో ఉందని సల్మాన్ ఖాన్‌తో చెప్పాను. నిందితులు ఇద్దరూ అరెస్టయ్యారు. వారిని ప్రశ్నిస్తారు. కేసు అంతు తేలుతుంది. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. ఎవ్వరినీ ఈ విధంగా లక్ష్యం చేసుకోరాదు' అని అన్నారు. 'ఏ ముఠానూ లేదా ముఠా పోరునూ అనుమతించేది లేదు. ఇలా జరగడాన్ని అనుమతించం. (లారెన్స్) బిష్ణోయిని అంతం చేస్తాం' అని షిండే చెప్పారు.

## గల్ఫ్ కార్మికులకు... భీమా పథకం



హైదరాబాద్: గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాదిపై ఆదారపడి ఉన్నాయన్నారు. ఏజెంట్ల చేతిలో చిక్కుకుని మోసపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏజెంట్లకు చట్టబద్దత ఉండాలని... రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్నవాళ్లే ఏజెంట్లని అన్నారు. గల్ఫ్ వెళ్లే ముందు కార్మికులకు శిక్షణ ఇస్తామన్నారు. ప్రజాభవన్ లోనే గల్ఫ్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామని సిఎం తెలిపారు.
సెప్టెంబర్ 17లోగా గల్ఫ్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామన్న రేవంత్.. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తామని తెలిపారు. బాధితులు ఎప్పుడైనా ప్రజాభవన్ లో సంప్రదించేలా బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తామని.. గల్ఫ్ బాధిత పిల్లలకు మంచి చదువును అందిస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు.

## తొలి ప్రయత్నంలోనే 'అనన్య' ఘనత

### సొంత ప్రిపరేషన్‌తో సివిల్స్ ఫలితాల్లో మూడో ర్యాంకు

హైదరాబాద్ : యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో పాలమూరు మట్టిబిడ్డ మెరిసిపోయింది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దోనూరు అనన్య రెడ్డి తొలి ప్రయత్నంలోనే మూడో ర్యాంకు సాధించింది. ఆలిండియాలో థర్డ్ ర్యాంకు సాధించిన అనన్యకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామం మాది. ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ మిరాండ హౌస్‌లో జియోగ్రఫీలో డిగ్రీ పూర్తి చేశాను. ఇక డిగ్రీ చదువుతున్న సమయంలోనే సివిల్స్ మీద దృష్టి సారించాను. దీంతో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు కష్టపడి చదివాను. ఆంథ్రోపాలజీ ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకున్నాను. ఇందుకు హైదరాబాద్‌లోనే కోచింగ్ తీసుకుని పకడ్బందీగా చదివాను. అయితే ఈ ఫలితాల్లో మూడో ర్యాంకు వస్తదని



ఊహించలేదు అని అనన్య రెడ్డి తెలిపారు. సామాజిక సేవ చేయాలనే తపన తనలో చిన్నపట్నుంచే ఉందన్నారు. ఈ క్రమంలోనే సివిల్స్‌పై దృష్టి సారించి సాధించాను. తమ కుటుంబంలో సివిల్స్ సాధించిన తొలి అమ్మాయిని తానేనని చెప్పారు. నాన్న సెల్ఫ్ ఎంప్లాయ్ కాగా అమ్మ గృహిణి అని పేర్కొన్నారు.

## సంపాదకీయం

# దేశంలో వైవిధ్యానికి అండ ప్రాంతీయ పార్టీలే!

'మేం జాతీయ పార్టీకి చెందిన ప్రాంతీయ నాయకులం. ఆయన ప్రాంతీయ పార్టీకి చెందిన జాతీయ నాయకుడు' తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావు గురించి రాజకీయ మేధావిగా పేరుపొందిన కాంగ్రెస్ నాయకుడు ఎస్. జైపాల్ రెడ్డి అన్న మాటలివి. ప్రత్యర్థిలోని సుగుణాలను మెచ్చుకోవడం ఆయన సహజ లక్షణం. నేటి లోక్?సభ కొందరు జాతీయ పార్టీల నాయకులు ప్రాంతీయ పార్టీలపై విమర్శలు చేస్తున్నారు: ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలకు పనేమిటి? వాటికి జాతీయ దృక్పథం, సిద్ధాంతాలు, ప్రణాళికలు ఉండవు కదా? అవి రాష్ట్రాలకే పరిమితమైతే సరిపోతుంది కదా? వాటి వల్ల ఓట్లు చీలి జాతీయ రాజకీయ స్వరూపమే మారిపోతోంది కదా? అంటున్నారు. ఈ నేపథ్యంలో జైపాల్ రెడ్డి మాటలను గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యం గురించి మాట్లాడుకోవడానికి ముందు అసలు జాతీయ పార్టీలు అంటే ఏమిటో చూద్దాం. ఏదైనా పార్టీకి జాతీయ పార్టీ హోదా గుర్తింపు ఇచ్చే విషయమై ఎన్నికల కమిషన్ 2016లో నిబంధనలు జారీ చేసింది. దాని ప్రకారం ఈ హోదా రావాలంటే మూడు అర్హతలను కలిగి ఉండాలి. ఆ పార్టీకి లోక్?సభ ఎన్నికల్లో కనీసం మూడు రాష్ట్రాల్లో తక్కువలో తక్కువ రెండు శాతం ఓట్లు వచ్చి ఉండాలి. లోక్?సభ, అసెంబ్లీ ఎన్నికలకు కలిపి కనీసం నాలుగు రాష్ట్రాల్లో నాలుగు శాతం ఓట్లు సంపాదించాలి. కనీసం నాలుగు లోక్?సభ స్థానాలను గెలిచి ఉండాలి. నాలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర స్థాయి పార్టీలుగా గుర్తింపు పొంది ఉండాలి. అంటే దీని అర్థం ఏదైనా పార్టీకి జాతీయ స్థాయి పార్టీగా గుర్తింపు రావాలంటే అది కశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా విస్తరించాల్సిన పనిలేదు. నాలుగు రాష్ట్రాల్లో ఉనికి ఉంటే చాలు. ఈ నిబంధనల ప్రకారం దేశంలో ఆరు పార్టీలకు జాతీయ స్థాయి హోదా గుర్తింపు దక్కినా నిజానికి వాటిలో దేశ వ్యాప్తంగా విస్తరించినవి తక్కువే. కొన్నయితే బహుళ రాష్ట్రాల పార్టీలు తప్ప నిఖార్సయిన జాతీయ పార్టీలేమీ కావు. జాతీయ పార్టీలు అంటే అన్ని ప్రాంతాల వారిని, అన్ని వర్గాల వారిని కలుపుకొని వెళ్లేవని అనుకోవడం సహజం. కానీ అన్ని ప్రాంతాల్లో ఉన్నామని చెప్పుకోవడం తప్పిస్తే అన్ని వర్గాల వారికీ ఎన్నికల్లో టిక్కెట్లు కాదు కదా, సభ్యత్వమైనా ఇస్తున్నామా అని గట్టిగా చెప్పుకొనే పార్టీలు ఎన్ని ఉన్నాయి? కొన్ని వర్గాలను పూర్తిగా విస్మరించే పార్టీలు నిజమైన జాతీయ పార్టీలు అవుతాయా? వాటి సిద్ధాంతాలను సంపూర్ణ జాతీయ దృక్పథం అనవచ్చా? వాటి కీలక నాయకత్వంలో అన్ని ప్రాంతాల వారికి, వర్గాల వారికి తగిన భాగస్వామ్యం ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతాయి. చట్టపరమైన నిబంధనలు పక్కన పెడితే ప్రజల ఆలోచనలు, ఊహల ప్రకారం ఉన్న నిజమైన జాతీయ పార్టీలు ఎన్ని అన్నదానికి కచ్చితమైన సమాధానం కష్టం. ఇలాంటి సందర్భంలో లోక్?సభ ఎన్నికలను జాతీయ పార్టీలకే పరిమితం చేయాలన్న వాదనకు ఆధారం, ప్రాతిపదికే ఉండదు. సరైన జాతీయ స్థాయి పార్టీలు లేనందునే దేశ నిర్మాణం, జాతీయ స్థాయి రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల భూమిక కీలకంగా మారింది. ఇది విస్మరించలేని వాస్తవం. ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలని, కొందరి స్వార్థం కోసమే ఏర్పాటయ్యాయని ఉన్న విమర్శలు కూడా సరికాదు. ప్రతి ప్రాంతీయ పార్టీకి ఒక చారిత్రక నేపథ్యం ఉంది. ఉదాహరణకు ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటయింది. నెలకొల్పిన సందర్భంలో దాన్ని 'ఉప ప్రాంతీయ పార్టీ' అని ఎద్దేవా చేసిన వారెందరో. కానీ లక్ష్యాన్ని సాధించి జాతీయ స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు ఆదర్శమైందన్నది వాస్తవం. ప్రత్యామ్నాయ భావజాల వ్యాప్తి కోసం తమిళనాడులో ద్రవిడ పార్టీలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తెలుగువాడి ఆత్మగౌరవం, అభివృద్ధి నినాదాలతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రాంతీయ ఆకాంక్షలు నెరవేరేలా చేయడం కోసం మహారాష్ట్రలో శివసేన ఏర్పాటైంది. జయప్రకాశ్ నారాయణ, లోహియా చైతన్యంతో ప్రాంతీయ సామాజిక న్యాయం, లౌకిక సిద్ధాంతంతో సమాజ్‌వాది పార్టీ ములాయం సింగ్ యాదవ్, రాష్ట్ర జనతాదళ్ పార్టీ లాలు ప్రసాద్ యాదవ్ స్థాపించారు. ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో జాతీయ పార్టీ సమర్థంగా వ్యవహరించనప్పుడు పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ వంటి ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. కొంతమంది నాయకుల వ్యక్తిగత కోరికలు నెరవేరనప్పుడు పార్టీలను ఏర్పాటు చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. పార్టీని సొంత ఎస్టేటుగా, ఆదాయ వనరుగా, వ్యాపారంగా భావించిన వారూ కొన్ని రాష్ట్రాల్లో ఉన్నారు. వాటిని ఉదాహరణగా చూపించి మొత్తం ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలేనని, అవి దీర్ఘకాలంలో మనుగడ సాగించలేవని విమర్శలు చేయడం సరిరాదు. దేశ నిర్మాణంలో ప్రాంతీయ పార్టీలు పోషించిన పాత్రకు ఉదాహరణలు కోకొల్లలు. తాగునీరు, కరెంటు వంటి సమస్యలు లేకుండా హైదరాబాద్ దేశానికే ఉపాధి కేంద్రంగా మారిందంటే దాని వెనుక బీఆర్ఎస్ కృషి ఎవరూ కాదనలేనిది. వ్యవసాయ రంగం అభివృద్ధిలో తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శంగా నిలిచింది.

# బడా పారిశ్రామిక వేత్తల పనిముట్టు ప్రధాని



కొజికోడ్: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ పై విమర్శలు గుప్పించారు. కొంత మంది సంపన్న పారిశ్రామికవేత్తల చేతి పనిముట్టుగా ఆయన తయారయ్యారన్నారు. అంతేకాక ప్రధాని మోడీ దేశ ప్రజలను వాస్తవిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారన్నారు. ఆ విధంగా ఆయన భారత్ లోని సంపన్నులకు తోడ్పడుతున్నారని, వారి బ్యాంకు రుణాలను మాఫీ చేస్తూపోతున్నారన్నారు. " ప్రధాని నరేంద్ర మోడీ ఐదారుగురు పెద్ద పారిశ్రామిక వేత్తలకు పనిముట్టుగా తయారయ్యారు" అని వాయనాడ్ ఎంపీ అయిన రాహుల్ గాంధీ ఆరోపించారు.

# కాంగ్రెస్ కుండలా పగిలిపోతుంది: పెద్ది సుదర్శన్ రెడ్డి



హన్మకొండ: ఖైరతాబాద్ ఎంఎల్ఎ దానం నాగేందర్‌కు అనర్హత నోటీసులు వచ్చాయని, తరువాత వచ్చేది ఎంఎల్ఎ కడియం శ్రీహరికేనని మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మడికొండలో స్టేషన్‌ఘన్‌పూర్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. త్వరలో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఎన్నికలు రానున్నాయని, కడియం శ్రీహరికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. బిఆర్ఎస్‌ను మోసం చేసిన కడియం కాంగ్రెస్‌ను కూడా మోసం చేయడం ఖాయమన్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత కాంగ్రెస్ కుండలా పగిలిపోతుందని చురకలంటించారు. కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, భారీ మెజార్టీతో సుధీర్ కుమార్‌ను గెలిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సుధీర్ కుమార్, ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంఎల్‌సి మధుసూదనాచారి, మాజీ ఎంఎల్ఎలు రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డిలు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌పై ఇసికి ఆమిర్ ఖాన్ ఫిర్యాదు




ముంబై: కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నకిలీ ప్రచార ప్రకటనపై ప్రముఖ సినీనటుడు ఆమిర్ ఖాన్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కృత్రిమ మేధ(ఎఐ) ద్వారా సృష్టించిన తన డీప్ ఫేక్ వీడియోను ఈ యాడ్‌లో ఉపయోగించారని ఆమిర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతి పౌరుడి బ్యాంకు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామన్న వాగ్దానం ఏమైందంటూ అధికార బిజెపిని ఈ ఆమిర్ ఖాన్ ప్రశ్నించడం ఈ వీడియోలో కనిపించింది. అయితే గ10 సంవత్సరాల క్రితం తాను నిర్వహించిన సత్యమేవ జయతే అనే టివి షోకు చెందిన ఎపిసోడ్‌ను ఎఐ ద్వారా డీప్ ఫేక్ వీడియో తీసి ఈ యాడ్‌లో వాడుకున్నారని ఆమిర్ ఖాన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమిర్ ఖాన్ దీనిపై న్యాయపరమైన చర్యలు చేపట్టారని, ఈ విషయాన్ని ఎన్నికల సంఘం అధికారుల దృష్టికి తీసుకెళ్లారని ఆయన అధికార ప్రతినిధి తెలిపారు. తన 35 ఏళ్ల సినీ జీవితంలో ఆమిర్ ఖాన్ ఎన్నడూ ఏ రాజకీయ పార్టీకి మద్దతు ప్రకటించలేదని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికలలో ఎన్నికల కమిషన్ ద్వారా ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి ఆయన ప్రచారాన్ని చేశారని తెలిపారు. ఒక రాజకీయ పార్టీకి మద్దతిస్తూ వైరల్ అయిన వీడియో పట్ల తాము ఆందోళన చెందామని ఆయన చెప్పారు. ఇది పూర్తిగా నకిలీ వీడియో అని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి వాస్తవం లేదని ఆయన చెప్పారు. ముంబై పోలీసుకు చెందిన సైబర్ క్రైమ్ సెల్‌లో ఫిర్యాదు చేయడంతోసహా అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామని ఆయన చెప్పారు. ప్రజలందరూ ఓటు వేసి ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆమిర్ ఖాన్ ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన చెప్పారు.

# పెద్దపల్లిలో పెద్ద మెజారిటీతో గెలుస్తున్నం.. వరంగల్‌లో వంద శాతం విజయం మనదే : కేటీఆర్



హైదరాబాద్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిపారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. వరంగల్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని గుర్తు చేశారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇక పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయమై పోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు. అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. నాయకుల వలసల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని, తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌తోనే ఉందన్నారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అసలైన సమస్యలు చర్చకు రాకుండా ప్రజల దృష్టిని మరల్చే ఇలాంటి కుట్రలను క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలని సూచించారు.

## మళ్లీ అధికారం మనదే...

# ఇలాంటి దాడులు ఆపలేవు





**గన్నవరం :** అడుగుడుగునా జనం బ్రహ్మరథం పడుతూ.. నీవే సీఎం జగనన్న .. నీవే కావాలి అనే నినాదాల నడుమ ఏపీ సీఎం జగన్ యాత్ర 15వ రోజు కొనసాగింది. ప్రజావ్యతిరేకులు రాళ్ల దాడితో గాయపడగా విశ్రాంతి అవసరమని డాక్టర్లు సూచించినా వెనుకాడక మేమంతా సిద్ధంగా ఉన్నామన్న జనం కోసం జగన్ ముందడుగు వేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో బస అనంతరం సోమవారం యాత్ర ప్రారంభం అయ్యింది. ఊరూర జనం కదలి వచ్చారు. కేసరపల్లి నుంచి బయలుదేరిన జగన్ యాత్ర గన్నవరం చేరుకోగా.. గన్నవరం అంతా జనం సంద్రంగా మారింది. ఇక్కడ నుంచి జొన్నపాడు వరకూ జనం జగన్ వెంటే కదంతొక్కారు. మేమంతా సిద్ధంగా ఉన్నామని నినదించారు. ఈ జనం పరవళ్లను, ప్రవాహాన్ని చూసి జగన్ చలించిపోయారు. ప్రజల ఆశీర్వాదం వల్లే అదృష్టవశాత్తూ ఈ దాడి నుంచి తాను తప్పించుకున్నాని అన్నారు.. తనను కలసిన నేతలతో మాట్లాడుతూ.. ఇలాంటి దాడులు తనను ఆపలేవన్నారు. దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం తనకు ఉన్నాయని చెప్పారు. ధైర్యంగా అడుగులు ముందుకేద్దాం.. ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని జగన్ వారితో అన్నారు. బస్సుయాత్రలో భాగంగా రోజూ ఉదయం 9 గంటల నుంచి సంబంధిత నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలను కలుస్తున్నారు. కాగా, సోమవారం ఈ కార్యక్రమానికి కృష్ణా , ఎన్టీఆర్ జిల్లాల్లోని ఆయా నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలే కాకుండా రాష్ట్రం నలుమూలనుంచి పలువురు నాయకులు తరలివచ్చారు.

శాసనమండలి చైర్మన్ కె. మోషేన్ రాజు, మంత్రులు జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రజావ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఎంపీ ఆయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్, ఒంగోలు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, పెడన నియోజకవర్గ అభ్యర్థి ఉప్పాల రాము, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, పామర్రు ఎమ్మెల్యే అనిల్ కుమార్, గన్నవరం ఎమ్మెల్యే వంశీ మోహన్, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి దేవినేని అవినాష్, మైలవరం అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సీఎం జగన్ మోహన్ రెడ్డిని పరామర్శించారు.

కృష్ణా జిల్లా కేసరపల్లిలో బస తర్వాత సోమవారం ఉదయం మేమంతా సిద్ధం యాత్రకు జగన్ మోహన్ రెడ్డి బయలుదేరుతున్న తరుణంలో ఎన్టీఆర్ జిల్లా, నంద్యాల జిల్లాలకు చెందిన తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు వైసీపీలో చేరారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఉమ్మడి రాష్ట్రంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్, టీడీపీ అధికార ప్రతినిధి ముస్తాఫా మొమిన్, కర్నూలు జిల్లా తాలిమీ బోర్డు అధ్యక్షుడు ముఫ్తీ నూర్ మహమ్మద్, మహమ్మద్ ఇలియాస్‌కు పార్టీ కండువ కప్పి వైసీపీలోకి జగన్ ఆహ్వానించారు. ఇక.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ కీలకనేత చిరుమామిళ్ల శ్రీనివాసరావు (అలియాస్ బుజ్జి), నందిగామ పట్టణ మాజీ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ వడ్డెలి శ్రీనివాసరావు, నందిగామ మున్సిపల్ టీడీపీ కీలక నేత వై. రామారావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోడపాటి బాబూరావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, సీనియర్ నేతలు షేక్ హసీనా, కొమ్ము విజయరాజు వైసీపీలో చేరారు.

విజయవాడలో సీఎం జగన్‌పై దాడి నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ భద్రత ఏర్పాట్లు చేసింది. కట్టుదిట్టంగా, పకడ్బందీగా పోలీసుల పహారా ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా వివిధ జిల్లాల నుంచి డీఎస్పీలకు బాధ్యతలు అప్పగించారు. సీఎం వెళ్లే మార్గాలను మూడు సెక్టారులుగా విభజించారు. ఒకొక్క సెక్టార్‌కు ఒక డీఎస్పీ , ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు బందోబస్తులో ఉన్నారు.

**దర్యాప్తు ముమ్మరం**

సీఎం జగన్‌పై రాయితో దాడి చేసిన కేసులో నిందితులను పట్టుకునేందుకు విజయవాడ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విజయవాడలో 'మేమంతా సిద్ధం' రోడ్ నిర్వహిస్తుండగా శనివారం రాత్రి సింగనగర్ డాబా కొట్లరోడ్డులో రాయి తగిలి జగన్ నుదుటిపై గాయమైంది. ఈ ప్రాంతంలో అనుమానితుల కదలికలపై స్థానికుల నుంచి స్టేట్ మెంట్లను పోలీసులు రికార్డు చేశారు. వారం రోజులుగా పదే పదే స్థానికంగా తిరిగిన వారి వివరాలు సేకరిస్తున్నారు. ఘటనా స్థలంలో ఉన్న సెల్ టవర్స్ నుంచి దాడి తర్వాత ఎక్కువ సార్లు మాట్లాడిన వారి ఫోన్ కాల్స్ పై టెక్నికల్ టీమ్ ఫోకస్ చేసింది. వివేకానంద స్కూల్ ప్రాంగణం నుంచే దాడి జరిగినట్టు పోలీసులు నిర్ధారించారు.

# 75 వేలకు చేరిన బంగారం




ముంబై: అతి ప్రేమ అనర్థదాయకం అంటారు. మనుషులకే కాదు, బంగారానికీ ఇది వర్తిస్తుంది. భారతీయులు, ముఖ్యంగా అతివలు అత్యంత ఇష్టపడే పుత్తడి ఇప్పుడు కష్టపెడుతోంది. ప్రస్తుతం, స్వర్ణం ధర రికార్డ్ స్థాయిలో చిటారుకొమ్మన మిఠాయి పొట్లంలా మారింది. అంత ఎత్తుకు ఎగిరే ధైర్యం, ఓపిక సాధారణ జనం దగ్గర లేవు. దిల్లీ బులియన్ మార్కెట్‌లో, 10 గ్రాముల బంగారం (24 క్యారెట్లు) రూ. రూ.74,130 స్థాయిలో ఉంది. ఈ రోజు 10 గ్రాముల పసిడి రేటు (24 క్యారెట్లు) రూ. 980 జంప్ చేసింది. పన్నులేవీ కలపకుండా ఉన్న రేటు ఇది. టాక్స్‌లు కూడా కలుపుకుని 10 గ్రాముల స్వచ్ఛమైన గోల్డ్ రేటు రూ. 75,300గా కొనసాగుతోంది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 2,400 డాలర్ల వద్ద ఉంది. ఈ రోజు వెండి ధర అమాంతం కూడా కిలోకు రూ. 1,000 పెరిగింది. ప్రస్తుతం కిలో వెండిని రూ. 86,050 చొప్పున అమ్ముతున్నారు, ఇది అండర్ సేల్. అంటే.. వాస్తవ ధర కన్నా తగ్గించి ఇస్తున్నారు. ప్రజలు పసిడిని కొనలేక వెండి ఆభరణాల వైపు చూస్తున్నారు. సిల్వర్ రేట్ మెరుపులకు ఇది కూడా ఒక కారణం. అప్పుడు 102 రూపాయలు – ఇప్పుడు రూ.75,300 57 సంవత్సరాల క్రితం, 1967లో, 10 గ్రాముల (24 క్యారెట్లు) బంగారం ధర 102 రూపాయలుగా ఉంది. అప్పట్లో కూడా దీనిని ఎక్కువ రేటు అనుకున్నారట జనం. ఆ తర్వాత... 1973లో 278 రూపాయలకు, 1977లో 486 రూపాయలకు, 1980లో 1,330 రూపాయలకు, 1985లో 2,130 రూపాయలకు పెరిగింది.క్యాలెండర్‌లో 1990 సంవత్సరం కనిపించే సరికి, 10 గ్రాముల ప్యూర్ గోల్డ్ రేట్ 3,200 రూపాయలకు చేరింది. 1995లో 4,680 రూపాయలకు ఎగబాకింది. 2000లో ఇది 4,400 రూపాయలకు, 2007లో 10,800 రూపాయలకు, 2011లో 26,400 రూపాయలకు, 2018లో 31,438 రూపాయలకు జంప్ చేసింది. గత ఐదేళ్లలోనే 10 గ్రాముల స్వచ్ఛమైన పుత్తడి ధర రెట్టింపు పైగా పెరిగింది. 2019లో 35,220 రూపాయలుగా ఉంటే, ఇప్పుడు 75,300 రూపాయలకు చేరింది. అంటే, సరిగ్గా ఐదేళ్ల క్రితం 10 గ్రాములు బంగారం కొన్న డబ్బుకు ఇప్పుడు 5 గ్రాములు మాత్రమే వస్తుంది. ఈ రేటు 2020లో 48,651 రూపాయలుగా, 2022లో 52,670 రూపాయలుగా, 2023లో 65,330 రూపాయలుగా ఉంది.బంగారాన్ని సేఫ్ హెవెన్‌గా చూస్తారు. సంక్షోభ సమయాల్లో పెట్టుబడులకు రక్షణ కల్పించే పెట్టుబడి సాధనం ఇది. ప్రస్తుతం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగాయి. వివిధ దేశాల కేంద్ర బ్యాంక్‌లు టన్నుల కొద్దీ బంగారాన్ని కొంటున్నాయి. గత ఏడాది, చైనా కేంద్ర బ్యాంక్ 225 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసి, తన పసిడి నిల్వలను 2200 టన్నులకు పైగా పెంచుకుందని సమాచారం. పోలండ్ 130 టన్నులు, సింగపూర్ 77 టన్నుల బంగారాన్ని కూడగట్టాయని తెలుస్తోంది. మన రిజర్వ్ బ్యాంక్ కూడా తక్కువేమీ కాదు. ఖీఃఎ, ఇటీవలి కొన్ని నెలల్లో 13 టన్నుల గోల్డ్ కొనుగోలు చేసింది. దీంతో, ఈ ఏడాది జనవరిలో మొత్తం నిల్వలు 800 టన్నులకు చేరాయి. అమెరికన్ కేంద్ర బ్యాంక్ యూఎస్ ఫెడ్, తన వడ్డీ రేట్లను తగ్గించే ఆలోచనలో ఉంది. ఈ కారణాల వల్ల అంతర్జాతీయంగా ఎల్లో మెటల్‌కు డిమాండ్ పెరిగింది, ఆ ప్రభావం భారతీయ మార్కెట్‌పైనా పడింది.

# డ్రగ్స్ వినియోగంపై పోలీసులు ఉక్కుపాదం



**హైదరాబాద్:** రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నా కొన్ని చోట్ల గంజాయి వినియోగం బయటపడుతూనే ఉంది. ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు డ్రగ్స్ అండ్ డ్రైవ్ విధానాన్ని తెరపైకి తీసుకొచ్చారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాగిన మత్తులో ప్రమాదాల నివారణ, మద్యం తాగే వారిలో పరివర్తన తీసుకురావడం కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు విస్తృతంగా నిర్వహిస్తారు. ఇప్పుడు, అదే తరహాలో 'డ్రగ్స్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్న వారిని, ముఖ్యంగా గంజాయి తాగే వారిని గుర్తించడం కోసం 'ఎబోన్ యూరిన్ కప్' యంత్రంతో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఈ పరీక్షల కిట్ సమకూర్చింది. వీటిని అన్ని పోలీస్ స్టేషన్లకూ పంపగా.. ఇప్పటికే కొన్ని స్టేషన్లలో తనిఖీలు కూడా మొదలయ్యాయి. ఈ కిట్ ద్వారా గంజాయి తాగే వారిని ఎలా నిర్ధారించాలో కూడా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ సీఐ ఉపేంద్రరావు, ఎస్సై సంతోష్ రావు సోమవారం డోర్నకల్ లో డ్రగ్స్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. గార్ల ఎస్సై జీనత్ కుమార్ రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులకు పరీక్షలు చేశారు. 'గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలు వినియోగించారనే అనుమానం వచ్చిన వారిపై ఈ కిట్ ద్వారా మూత్ర పరీక్ష నిర్వహిస్తాం.

# ఓటుబొమ్మ కాదు, కోట్లజనం గొంతు...!




అంటరానితనాన్ని సమూలంగా అంతమొందించాలని ప్రపంచ వేదికల మీద హక్కుల స్వరాన్ని బలీయంగా వినిపించిన నిమ్నజాతుల విమోచకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. ఆ దిశగా సాగిన పోరాటం ఈనాటికీ భారత సామాజికచట్రాన్ని కుదిపేసే పరిణామమే. అందుకే 'జీవించి ఉన్న అంబేద్కర్ కంటే మరణించిన అంబేద్కర్ మరీ ప్రమాదకరం' అన్నాడు ధనంజయ్ కీర్. తిలక్, సావర్కర్, భగత్‌సింగ్, ఫూలే జీవితచరిత్రలు రాసిన కీర్, అంబేద్కర్ జీవితచరిత్రనూ రాశారు. దక్షిణాసియా రాజనీతిజ్ఞుడు ప్రొఫెసర్ క్రిష్టఫర్ జఫర్‌లాట్ కీర్‌ను కొనియాడుతూ అంబేద్కర్‌ని గొప్పగా ఆవిష్కరించిన పరిశోధకుడని అన్నారు. మన భారతావనిలో అంబేద్కర్ విగ్రహం లేని దళితవాడ ఒక్కటీ లేదు. వాటిలో ప్రాణత్యాగాలతో నిర్మాణం జరిగిన విగ్రహాలూ చాలానే ఉన్నాయి. అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడమంటే దళితకులాలకు ఒక పండుగే కాదు మహోద్యమం. ఈ పరిస్థితుల్ని పసిగట్టిన రాజకీయపార్టీలు అంబేద్కర్ విగ్రహాలతో లబ్ధి పొందడం కోసం నిత్యం ప్రయత్నిస్తున్నాయి. ఆ క్రమంలోనే గతంలో మాయావతి ఉత్తరప్రదేశ్‌లో స్మృతివనం నిర్మించారు. తెలంగాణలో కేసీఆర్ భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో అడుగుముందుకేసి రూ. 400 కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో స్మృతివనాన్ని కట్టించారు. ఇలా దేశమంతా పుట్టుకొస్తున్న స్మృతివనాల మధ్యలో ఆర్భాటంగా ఏర్పాటు చేస్తున్న భారీ అంబేద్కర్ విగ్రహాలు ప్రభుత్వాల వైఖరిని తేటతెల్లం చేస్తున్నాయి. వాస్తవానికి ఆయన ఆశించిన అభివృద్ధి, సంక్షేమాల్ని అమలు చేయడం కోసం ఇదంతా జరగడం లేదు. కేవలం ఆయనను అభిమానించే కోట్లాదిజనం ఓట్ల కోసం మాత్రమే ఈ తతంగం సాగుతోందని సామాన్యులకు సైతం తెలిసిపోతోంది. తెలంగాణలో ప్రేమ వివాహాలు చేసుకున్న దళితులు మంథనీ మధుకర్, ప్రణయ్‌లను భయంకరంగా హత్య చేశారు అనేక రాష్ట్రాలలో ఇలాంటి ఘటనలే ఎన్నో జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని అంతమొందించలేనప్పుడు ఇక రాజ్యాంగస్ఫూర్తి అనేది ఎక్కడుంది? పోటీపడి విగ్రహాలు ఏర్పాటు చేయడం కంటే ప్రాథమికహక్కుల్ని పరిరక్షించడం ముఖ్యవిధి అని ఈ ప్రభుత్వాలు ఎప్పటికి గుర్తెరుగుతాయో అర్థం కావడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విజయవాడలో నిర్మించిన అంబేద్కర్ స్మృతివనాన్ని ప్రత్యామ్నాయ సాంస్కృతిక శిఖరమంటూ ఘనంగా చాటుకుంటోంది. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రత్యేకబస్సుల్లో దళితుల్ని తీసుకొచ్చి స్మృతివనాన్ని చూపిస్తున్నారు. దళితజాతి కోసమే జగన్మోహన్‌రెడ్డి దాన్ని నిర్మించారని, మళ్ళీ ఆయన్నే గెలిపించుకోవాలని వాళ్ళకు చెబుతున్నారు. అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం అంబేద్కర్‌ను ఇలా ఓటుబొమ్మగా మలిచేస్తున్నారు. దళితుల అభివృద్ధి నిజంగా ప్రభుత్వ ధ్యేయమే అయితే నిరుద్యోగయువతకు ఉద్యోగాలు కల్పించి, వృత్తినైపుణ్యాలు పెంచి, రుణాలు మంజూరు చేసి వాళ్ల ఉన్నతికి తోడ్పడాలి. విద్యార్థులకు సకాలంలో ఉపకారవేతనాలు, విద్యారుణాలు అందించి ఆదుకోవాలి. అలాకాకుండా ప్రాథమికహక్కుల్ని కూడా పథకాలుగా మార్చేసి బటన్‌నొక్కి పండుగ చేసుకోవడం శ్రేయోరాజ్యస్ఫూర్తికి పూర్తి విరుద్ధం. అంబేద్కర్ పేరిట ఉన్న ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ పథకాన్ని జగన్‌రెడ్డి తన పేరు మీదకి మార్చుకున్నారు. అంబేద్కర్ పట్ల ఆయనకున్న గౌరవం ఎంతో ఈ చర్యే బట్టబయలు చేస్తోంది. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య వ్యవస్థను శక్తివంతమైన వ్యవస్థగా తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలికిన జగన్ కొత్తగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సగం సీట్లను రిజర్వేషన్ల పరిధి నుంచి తొలగించి కోట్లాదిరూపాయల ఫీజులకు అమ్ముకుంటున్నారు. 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' పథకం కింద వైద్యం చేయడానికి కార్పోరేట్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యారంగం కుంటుబడిపోయింది. తొంభైశాతం ఉన్న ఉద్యోగఖాళీలను భర్తీ చేయకపోవడంతో విద్యాసంస్థలు వెలవెలబోతున్నాయి. మధ్యాహ్నభోజన పథకం అమలు అంతంత మాత్రంగానే ఉంది. ఇక వసతిగృహాలు, గురుకుల పాఠశాలల పరిస్థితి చెప్పనక్కరలేదు. బియ్యంలోనో, అన్నంలోనో పురుగులు పడటం కాదు, ఏకంగా పథకాల్లోనే పందికొక్కులు పడ్డాయని విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఈ లోపాలను కప్పిపుచ్చుకోవడానికే నాసిరకం బూట్లు, బట్టలు, బ్యాగులు పంపిణీ చేస్తున్నారనే విమర్శల్లో వాస్తవం ఉంది. ఇంటర్మీడియేట్ విద్య నుంచి గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, రీసెర్చ్ డిగ్రీల వరకు పేదలను దూరం చేసి గందరగోళం సృష్టించారనే చెప్పాలి. అంబేద్కర్ ఇలాంటి విద్యావిధానాన్ని కోరుకోలేదు. ఆయన ఉచితవిద్య, వైద్యం ప్రభుత్వాల ప్రథమకర్తవ్యం కావాలని ఆకాంక్షించారు. అణగారినవర్గాలకు, నిమ్నజాతులకు ఉన్నతవిద్య అందుబాటులో ఉండడం కోసం నిరంతరం ఉద్యమించారు. దళితులు నా మేనమామలు అని ప్రకటించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు, దళితుడైన తన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను అతికిరాతకంగా హత్య చేసినా ఆయనకే అండగా నిలిచారు. డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలకు గురిచేసి అతడి చావుకు కారణమయింది జగన్ ప్రభుత్వమే. ఎస్సీ, ఎస్టీల నుంచి అధికమొత్తంలో డి%--%పట్టా భూములు బలవంతంగా లాక్కోవడంతో కొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా ఈ సర్కారు పట్టించుకోలేదు. రాష్ట్రంలో ఎన్నోచోట్ల అత్యాచార ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం గత మూడేళ్లలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులు వేలల్లో ఉన్నాయి. వీరిలో మరణించినవాళ్ళు గానీ, గాయపడ్డ బాధితులు గానీ సుమారు నాలుగువందల మంది ఉన్నారు. ఈ దుశ్చర్యలను ప్రశ్నించిన వ్యక్తుల మీద పలుచోట్ల దాడులు జరిగాయి. దళితులు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడంలో ఎన్నో ఆటంకాలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వాధికారులు, నాయకులు చొరవ తీసుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించిన సందర్భం ఒక్కటీ కనిపించదు. అటుతిప్పి ఇటుతిప్పి రాజకీయంగా లబ్ధి పొందే దిశగానే నడిపిస్తారు. 'గరగపర్రు' అంబేద్కర్ విగ్రహం తొలగింపులో కచ్చితంగా ఇదే జరిగింది. తరచు రాష్ట్రంలో ఏదోమూల అంబేద్కర్ విగ్రహాలను నేలమట్టం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం ఆయన విగ్రహాలు పూజ్యనీయమైపోతున్నాయి. ఆయనను ఆరాధించేవారితో ప్రభుత్వాధినేతకు జేజేలు పలికించడం పార్టీశ్రేణులతో పాటు అధికారులకు కూడా తప్పనిసరి అవుతోంది. అంబేద్కర్ విగ్రహాల నిర్మాణం ప్రజల్లో సామాజికచైతన్యం నింపడం కోసం కాదని, ఇదంతా రాజకీయ లబ్ధి కోసమేననే విషయం జాతిస్పృహ కలిగిన అందరికీ తెలిసిందే. ఇలాంటి మోసపూరిత రాజకీయాలకు అడ్డుకట్ట వేయడానికే ఆ మహనీయుడు ఈ దేశంలో మహిళలు, మైనారిటీలతో సహా అణగారిన ప్రజలందరికీ రాజ్యాంగరక్షణలు కల్పించారు. వాటిని చిత్తశుద్ధితో అమలు చేయకుండా నేటి పాలకులు ఆయన విగ్రహాల్ని ఓటుబొమ్మలుగా మార్చేయడం విచారకరం. రాజకీయప్రజాస్వామ్యం కంటే సామాజికప్రజాస్వామ్యాన్నే ఎక్కువగా ఆకాంక్షించిన అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా నేటి ప్రభుత్వాలు దిమ్మలు కట్టి బొమ్మలు పెట్టి మభ్యపెడుతున్నాయి. ఈ విషయాన్ని దళిత, బహుజన మేథోవర్గం గ్రహించాలి. భవిష్యత్‌తరాల్లో పెంపొందించవలసిన అంబేద్కర్ స్ఫూర్తిని పక్కదోవ పట్టిస్తున్నారనే సంగతిని సైతం గుర్తించాలి. అప్పుడే అంబేద్కర్ అంటే ఓటు బొమ్మకాదు, కోట్ల జనం గొంతు అనే విషయం పాలకుల తలకెక్కుతుంది. ఈ దేశంలో సామాజిక వెలివేతకు గురయిన కోట్లాదిమంది స్వరం తానొక్కడే అయి పోరాడిన ఆ యోధుడి సిద్ధాంతాలు ఆచరణలోకి వస్తాయి. ఆ సమోన్నత స్త్రీ విమోచకుడిని, రాజనీతిజ్ఞుడిని ఓటుబొమ్మను చేసి ఆడుకుంటున్నవారి ఆలోచనలకు సంకెళ్ళు పడతాయి. అదే ఆయనకు నిజమైన నివాళి అని ప్రభుత్వాలు గుర్తించాలి.

# చేనేత కార్మికులకు శుభవార్త!

## నేత కార్మికులకు అండగా 'నేతన్న భరోసా' పథకం

## – కొత్త విధానానికి సర్కారు కసరత్తు



**భూదానపోచంపల్లి :** ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేత కార్మికులకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 'నేతన్న భరోసా' కార్యక్రమాన్ని త్వరలో అమలు చేయనుంది. చేనేతల దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం ఆర్డర్లన్నీ 'టెస్కో' ద్వారానే కొనసాగించాలని నిర్ణయించింది. చేనేత కార్మికుల స్వయం సమృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 'నేతన్న భరోసా' అనే కొత్త విధానానికి రూపకల్పన చేస్తోంది. చేనేత, మరమగ్గాల కార్మికులకు దీర్ఘకాలిక లబ్ధి చేకూరేలా కొత్త పథకం ఉండాలని ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ఈ మేరకు త్వరలో 'నేతన్న భరోసా' కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పథకంతో చేనేత, మరమగ్గాల కార్మికుల సంక్షేమానికి తాత్కాలిక ప్రయోజనం కన్నా దీర్ఘకాలిక లబ్ధి చేకూరేలా ఈ విధానాన్ని తీసుకు రానున్నారు. ఏడాది మొత్తం పని ఉండేలా రూపకల్పన చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇండియన ఇనస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచటీ) ఏర్పాటు, హ్యాండ్లూమ్ పార్కు పునరుద్ధరణ, కొత్త పవర్‌లూమ్ క్లస్టర్ల అభివృద్ధి, మైక్రో హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు, నేషనల్ సెంటర్ ఫర్ డిజైన్ల ఏర్పాటు, స్టేట్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ పాలసీ తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. నేతన్నల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాలను అనుసంధానం చేయడంతోపాటు రావాల్సిన బకాయిలను తెచ్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆ అధికారి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చేనేత సహకార సంఘాలకు పెండింగ్‌లో ఉన్న రూ. 8.81 కోట్ల బకాయిలను విడుదల చేసిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలు 'టెస్కో' ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. మ్యాక్స్ సహకార సంఘాలను ప్రోత్సహించిన బీఆర్ఎస్ సర్కారు విధానాలతో అసలైన కార్మికులకు లబ్ధి చేకూరలేదని, వ్యాపారులు, దళారుల జోక్యం మితిమీరిందనే ఆరోపణలు అప్పట్లో వెల్లువెతాయి.

# రఘునాథపల్లిలో జోరుగా నీటి దందా

## పుట్టగొడుగుల్లా వెలిసిన వాటర్ ప్లాంట్లు

**రఘునాథపల్లి :** జలమే జగతికి మూ లం.. అలాంటి జలం గరళమవుతోంది.. జిల్లా వ్యాప్తం గా తాగునీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. వేసవి కాలం కావడంతో 'మూడు ప్లాంట్లు... ఆరు క్యాన్‌లు' అనే తరహాలో దినదినాభివృద్ధి చెందుతోంది. పుట్టగొడు గుల్లా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వాహకులు లక్షలు సంపా దిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నీటి శుద్ధిలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమడు తున్నారు. క్యాన్ నీటికి అలవాటుపడిన ప్రజలు రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. పేరుకే మినరల్ వాటర్..కాని తాగి చూస్తే అంతా జనరల్ అని తెలుస్తోంది. జిల్లాలో 800కు పైగా వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. వాటిలో ప్రమాణాలు పాటిస్తున్నవి కొన్ని మాత్రమే. ఇంత జరుగుతున్నా అటు అధికారులు గాని, ఇటు పాలకులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయలంటే పది రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఆనారోగ్యాలకు ప్రధాన కారణం తాగు నీరే నని వైద్యులు చెబుతుంటారు. నీటిని కాచి, వడబోసి తాగమని సలహా ఇస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని క్యాన్‌ల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చేరడం వల్ల వాటిని తాగిన వారు ఆనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగుతున్న విక్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. జిల్లాలో వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తు న్నా సంబంధిత అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వేసవి కాలంలో వాటర్ ప్లాంట్ల ద్వారా జోరుగా నీటి వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో 75 శాతం మంది వాటర్ ప్లాంట్లకు సంబంధించిన నీటినే తాగుతున్నారు. దీంతో వాటర్ ప్లాంట్లకు మరింత డిమాండ్ పెరిగింది. 20 లీటర్ల క్యాన్ ధర ఇంటికి వస్తే రూ.10 నుంచి రూ.15 వరకు తీసుకుంటున్నారు. సగటున వాటర్ ప్లాంట్ల ద్వారా రోజుకు లక్ష పైచిలుకు నీటి క్యాన్‌లు సరఫరా అవుతున్నాయి. ఈ లెక్కన ఒక్క రోజులోనే రూ.15 లక్షల వరకు నీటి వ్యాపారం సాగుతుంది. వేసవిలో ఒక్కొక్క ప్లాంటు నిర్వాహకులు ప్రతీ రోజు 200 నుంచి 250 క్యాన్ల వరకు అమ్ముతున్నారు. జిల్లాలో సుమారు 800 వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. వీటి ద్వారా నెలకు సుమారు రూ.5 కోట్లకు పైగా నీటి వ్యాపారం సాగుతుంది.

# వెనిజులా కుట్రకు 22ఏళ్ళు! అయినా మారని అమెరికా తీరు



**కారకస్ :** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు హ్యూగో చావెజ్‌ను అధికారం నుండి కూలదోసేందుకు పెట్టుబడిదారీవర్గం జరిపిన కుట్రకు ఈ నెల 11తో 22ఏళ్లు నిండాయి. తమ ఆర్థికాధికారాలను కోల్పోతామన్న భయంతో వ్యాపార, వాణిజ్య వర్గాలు మితవాద మిలటరీ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేశారు. 1999లో ఎన్నికైన చావెజ్, కార్మికులకు సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన పలు కార్యక్రమాలతో బలివేరియన్ విప్లవాన్ని ప్రారంభించారు. వెనిజులా ప్రజలను దారిద్ర్యం నుండి బయటపడవేయాలన్నది తన లక్ష్యమని ప్రకటించారు. అక్షరాస్యతను విస్తరించాలని, ప్రజారోగ్యం, విద్య సేవలను మరింత మెరుగుపరచాలని భావించారు. రాజకీయాలను ప్రజాతంత్రీకరించాలనుకున్నారు. జాతీయ సంపదను ప్రజల చేతుల్లో పెట్టాలనుకున్నారు. 21వ శతాబ్దంలో సోషలిజం పేరుతో ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే కుట్రదారులు సాధించిన విజయం నిలవలేదు. వందలు, వేల సంఖ్యలో వెనిజులన్లు బలివారియన్ విప్లవ ప్రయోజనాలను కాపాడుకునేందుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి చావెజ్‌ను అధికారంలో కూర్చోబెట్టారు.

# ఇరాన్ దాడి పరిస్థితులను సంక్లిష్టం చేస్తుంది!




ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయడంపై ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ (ట్రినిడాడ్ అండ్ టొబాగో) ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు.'దాడి.. ప్రతిదాడుల విషవలయంలో ఈ ప్రాంతం కూరుకుపోవచ్చు. అనివార్యంగా మరిన్ని మరణాలు, బాధ తప్పకపోవచ్చు. ఇరాన్, ఇజ్రాయెల్‌పై డ్రోన్‌లు, క్షిపణులను ప్రయోగించడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళనగా ఉంది. దీని పరిష్కారానికి వివేకవంతంగా ఆలోచించి ముందుకు వెళ్లాలి. శాంతియుత చర్చలే ఈ సమస్యకు ఏకైక మార్గం. ఇరాన్ అధికారులు మా మాటను గౌరవిస్తారని ఆశిస్తున్నా. వారు చెప్పినట్లుగానే ఈ రోజు ఇజ్రాయెల్‌పై దాడికి దిగారు. ఇది ఇక్కడితో ఆగిపోతుందని భావిస్తున్నా' అని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు పెరగకుండా ఉండాలంటే అన్ని పక్షాలు సంయమనం పాటించాలని డెన్నిస్ పిలుపునిచ్చారు. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా శనివారం ఇరాన్ ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. దాడి అనంతరం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక అధికారులు, మంత్రులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో చర్చలు జరిపారు. ఇజ్రాయెల్ మరోసారి తప్పు చేస్తే దాని ప్రతిస్పందన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది.

# 2 లక్షలకు పైగా ఖాతాలు తొలగించిన ఎక్స్..!



**న్యూఢిల్లీ :** ప్రముఖ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) భారత్‌లో సుమారు 2 లక్షలకు పైగా ఖాతాలను తొలగించింది. ఐటీ నియమాలు 2021 ఉల్లంఘన కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 25 మధ్య మొత్తం 2,12,627 ఖాతాలను తొలగించినట్లు ఎక్స్ ప్రకటించింది. వీటిలో చిన్నారులపై లైంగిక వేధింపులను, నగ దృశ్యాలు ప్రోత్సహించే ఖాతాలు ఉన్నాయని తెలిపింది. సంస్థ తన నెలవారీ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. 'భారత్‌లోని యూజర్ల నుంచి 5,158 ఫిర్యాదులను స్వీకరించాం. వాటిలో 86 ఫిర్యాదుల్ని ప్రాసెస్ చేశాం. పరిశీలన అనంతరం వాటిలో 7 అకౌంట్లను రద్దు చేశాం" అని 'ఎక్స్' తెలిపింది. భారత్ యూజర్ల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో వేధింపులు (3,074), ద్వేషపూరిత ప్రవర్తన (412), అడల్ట్ కంటెంట్ (953) వేధింపులు (359).. వంటి అంశాలకు సంబంధించినవి ఉన్నాయని పేర్కొంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేలా ఉన్న 1,235 ఖాతాలను తొలగించినట్లు వెల్లడించింది. అలాగే, ఈ ఏడాది జనవరి 26 నుంచి ఫిబ్రవరి 25 మధ్య 5,06,173 ఖాతాలను ఎక్స్ తొలగించిన విషయం తెలిసిందే. వీటిలో 1,982 ఖాతాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని తెలిపింది.


# ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతునిస్తే... మేం ఆ పనిచేస్తాం



ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతల వేళ అమెరికాకు వార్నింగ్ ఇచ్చారు రష్యా అధ్యక్షుడు పుతిన్. ఉద్రిక్తతలపై అమెరికా జోక్యం చేసుకోవద్దని పుతిన్ హెచ్చరించారు.ఇజ్రాయెల్ వైపు ఇరాన్ ప్రయోగించిన కొన్ని డ్రోన్‌లను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పుతిన్ బెదిరింపులకు దిగారు. బైడెన్ ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే.. తామేమి చేతులు కట్టుకుని కూర్చోలేదని మండిపడ్డారు. ఇకపోతే, ఇజ్రాయెల్‌కు రక్షణగా ఉంటామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. భీకర దాడులను ఎదుర్కొని శత్రువును ఓడించడంలో ఇజ్రాయెల్ అద్భుతమైన సామర్థ్యాన్ని చూపించిందని బైడెన్ అన్నారు. ఇదే విషయాన్నినెతన్యాహుకు తెలిపానని వివరించారు. తాము ఇజ్రాయెల్‌కు ఉక్కుకవచంలా ఉండటానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఇరాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేయడానికి సాయం చేసినట్లు ప్రకటించారు. భవిష్యత్ లోనూ దీన్నే కొనసాగిస్తామన్నారు. ఇరాన్ దాడులను ఖండిస్తునానని స్పష్టం చేశారు. ఇరాన్ దాదాపు 300 డ్రోన్లు, క్షిపణులను తమపై ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. వాటిల్లో కొన్ని మాత్రమే తమ భూభాగంలోకి వచ్చాయని తెలిపింది. ఈ దాడిలో దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఐడీఎఫ్ స్థావరం తీవ్రంగా దెబ్బతినగా.. ఒకరు గాయపడ్డాడు. ఇరాన్ తన భూభాగంపై నుంచి నేరుగా ఇజ్రాయెల్‌పై దాడి చేయడం ఇదే తొలిసారి. డమాస్కస్ కాన్సులేట్‌పై జరిగిన ఘోరమైన దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసినట్లు తెలుస్తోంది.

# విపక్షాలను బద్నాం చేయటమే బీజేపీ పని

**జలోర్ :** ప్రజలు, వారి సమస్యల నుంచి ప్రధాని మోడీ దూరమయ్యారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. మోడీ విస్తృత అధికా రాలను అనుభవిస్తున్నారని, ఆయన చుట్టూ ఉన్నవారు నిజం చెప్పడానికి భయపడుతున్నారని అన్నారు. "దేశ అతిపెద్ద సమస్య ద్రవ్యోల్బణం. మోడీజీ దాన్ని కూడా అర్థం చేసుకోలేకపో తున్నారని నేను నమ్ముతున్నాను" అని ప్రియాంక గాంధీ రాజస్థాన్‌లోని జలోర్‌లో జరిగిన బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్ కాంగ్రెస్ అభ్యర్థిగా జలోర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆమె మాట్లాడుతూ "భారతదేశం లో జీ 20 సమ్మిట్ వంటి సంఘట నలు జరిగినప్పుడు



మేము కూడా గర్వపడుతున్నాము. అయితే మరొక వాస్తవం ఏమిటంటే పేద ప్రజలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం కారణంగా యువకులు బాధపడుతు న్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రపంచం మరిన్ని యుద్ధాలను భరించలేదు



ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంపై ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రస్ ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యప్రాచ్య ప్రాంతం పతనం అంచున ఉందని, ఆ ప్రాంతంతో పాటు ప్రపంచ దేశాలన్నీ మరిన్ని యుద్ధాలను తట్టుకోలేవని తెలిపారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న సమస్యలు తీవ్రతరం కాకముందే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇరాన్-ఇజ్రాయెల్ వివాదం నేపథ్యంలో నిర్వహించిన యూఎన్ఓ భద్రతా మండలి(యూఎన్ఎస్సీ) అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్-ఇజ్రాయెల్ సంయమనం పాటించాలని సూచించారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ చేసిన దాడిని, ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ చేసిన అటాక్‌ను గుటెర్రస్ ఖండించారు. మధ్యప్రాచ్యంలోని అనేక రంగాల్లో సైనిక ఘర్షణలకు దారితీసే ఏ చర్యలనైనా నియంత్రించాలని తెలిపారు. గాజాలోనూ తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని వెల్లడించారు. యూఎన్ఎస్సీ అత్యవసర సమావేశంలో ఇరాన్ రాయబారి అమీర్ ఎర్వానీ మాట్లాడుతూ..ఇరాన్ యుద్ధం కోరుకోవడం లేదని, దేశ స్వతంత్ర భద్రత కోసమే దాడి చేశామని తెలిపారు. ఐక్యరాజ్యసమితిలోని ఆర్టికల్ 51 ప్రకారం ఇరాన్‌కు దాడి చేసే హక్కు ఉందని నొక్కి చెప్పారు.

# 'నిరుద్యోగం'పై అదే నిర్లక్ష్యం!


ఎన్నికల సమయాలలో దేశం ఎదుర్కొనే ప్రధాన సమస్యల గురించి చర్చలు జరగాలి, రాజకీయ పార్టీలు సైతం ఆయా సమస్యలకు తామే విధంగా పరిష్కార మార్గాలు చూపుతామో చెబుతూ ప్రజల ముందుకు రావా లి. కానీ ప్రస్తుత ఎన్నికలలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రత్యర్థులపై అనుచిత విమర్శలు కురిపిస్తూ, భావోద్వేగాలు రెచ్చగొడుతూ, సంక్షేమ కార్యక్రమాలను చూపెడుతూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాలే ఎక్కువగా చేస్తున్నాయి. నేడు దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగ యువత. ఈ సమస్య గురించి అధికార, ప్రతిపక్షాలు చెప్పుకోదగిన విధంగా స్పందించడం లేదు. గత పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయట పడవేసానని చెప్పుకొంటున్న ప్రధాని నరేంద్ర మోడీ మొత్తం ప్రపంచం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేశామని కూడా చెప్పుకుంటున్నారు. కానీ తమ పాలనలో పెరుగుతున్న నిరుద్యోగ యువత గురించి మాటమాత్రం కూడా ప్రస్తావించే సాహసం చేయలేకపోతున్నారు. ప్రధాని మాటలలోనే 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం రేషన్ అందిస్తున్నట్లు వెల్లడవుతుంది. మరికొన్నేళ్లు ఈ సదుపాయం కొనసాగిస్తున్నట్లు కూడా ప్రకటించారు. దేశం ఎదుర్కొంటున్న భయంకరమైన ఆహార సంక్షోభాన్ని ఇది సూచిస్తుంది. చాలా కాలం పాటు నాలుగు ఏళ్ళ అవసరాలకు సరిపడిన ఆహార ధాన్యాలను గిడ్డంగులలో నిల్వచేయలేక, పురుగులు పట్టి విపరీత నష్టంకు గురవుతూ ఉండేవాళ్ళం. కానీ ఇప్పుడు ఎక్కడ ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుందో అన్నభయంతో ఎగుమతులపై ఆంక్షలు విధిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇటీవల ప్రకటించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' భారత దేశంలోని నిరుద్యోగ శ్రామికశక్తిలో 80 శాతం మంది యువత ఉన్నట్టు వెల్లడి చేసింది. మరీ ముఖ్యం గా, సెకండరీ విద్య లేదా అంతకంటే ఎక్కువ ఉన్న యువతలో నిరుద్యోగం 2000లో 35.2 శాతం నుండి 2022లో 65.7 శాతానికి పెరిగింది. నేడు విద్యావంతులైన యువత భయంకరమైన నిరుద్యోగం ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రచారం కలిపిస్తున్న నైపుణ్యాభివృద్ధి, స్టార్ట్ యాప్ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చెప్పుకోదగిన ప్రభావం చూపలేకపోయాయి. భారతదేశ ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ సైతం '2000 నుండి 2019 మధ్యకాలంలో యువత నిరుద్యోగం రెండు రెట్లు ఎక్కువ పెరిగింది, 5.7 శాతం నుండి 17.5 శాతానికి పెరిగింది.కానీ 2022లో 12.4శాతానికి తగ్గింది' అని చెప్పుకొచ్చారు. ప్రధానంగా మహిళల ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించిన ప్రధాని మోడీ ఇప్పుడా అంశాన్ని ప్రస్తావించడం లేదు. దేశంలోని శ్రామిక శక్తిలో 46% మంది కలిగి ఉన్న వ్యవసాయ రంగంపై కేవలం 5% పెట్టుబడులు మాత్రమే అందుతున్నాయి. యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్న కారణంగా వ్యవసాయరంగంలో ఉద్యోగాల సృష్టి జరగడం లేదు. 8% ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్న మాటలు సైతం తప్పుడు సంకేతాలు ఇస్తున్నాయి. కేవలం సంఘటిత రంగంలోని జిడిపిని మాత్రమే పరిగణనలోకి తీసుకొంటున్నారు. కీలకమైన అసంఘటిత రంగాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే వృద్ధి రేటు 1- 2 శాతంకు మించని పరిస్థితి నెలకొంది. మరోవంక వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాల సంఖ్య కూడా పడిపోతున్నది. గత ఎనిమిదేళ్లలో, 2013లో 7.5 మిలియన్ల నుండి 2019 నాటికి 2.9 మిలియన్లకు క్షీణించింది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న 10 సంవత్సరాలలో, ఆర్థిక వ్యవస్థ ప్రతి సంవత్సరం 7.5 మిలియన్ల వ్యవసాయేతర ఉద్యోగాలను సృష్టిస్తూ ఉండడంతో, ప్రతి ఏడాది 5 మిలియన్ల మంది ప్రజలు వ్యవసాయం నుండి నిష్క్రమించే అవకాశం కలిగెడిది. లాక్‌డౌన్ ఫలితంగా 2020లోనే 3.5 కోట్ల మంది ప్రజలు వ్యవసాయం వైపు మళ్లారు. కరోనా రెండవ వేవ్ మరో కోటి మంది వ్యవసాయం వైపు వెళ్లారు. వ్యవసాయంలో ఆర్థిక ఉత్పాదకత తక్కువగా ఉంటూ ఉండడంతో మన జిడిపిలో 15% మాత్రమే అందిస్తుంది. జాతీయ శాంపిల్ సర్వే ఆఫీస్ డేటా ప్రకారం 2017-18, నిరుద్యోగం గత 45 ఏళ్లలో అత్యధిక స్థాయిలో ఉంది. 2012లో 2.2 శాతం నుంచి 6.1 శాతానికి పెరిగింది. గత దశాబ్దంలో 15 నుండి 29 సంవత్సరాల మధ్య ఉన్న యువత నిరుద్యోగం స్థాయి రెట్టింపు, మూడు రెట్లు పెరిగాయి. పేదరికం స్థాయి కూడా విపరీతంగా పెరగడంలో ఆశ్చర్యం లేదు. ప్రపంచ బ్యాంకు సెప్టెంబర్ 2022 నివేదికలో పేదరికంలో నివసించే వ్యక్తులు 70 మిలియన్లు పెరిగారని పేర్కొంది. వీటిలో 56 మిలియన్లు భారతదేశం నుండి మాత్రమే రావడం గమనార్హం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ నియామకాలు మొక్కుబడిగా మారాయి. లక్షలాది ఖాళీలను భర్తీ చేయడం లేదు. తాత్కాలిక ఉద్యోగులతో కాలం గడిపేస్తున్నారు. పైగా, దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలలో కీలకమైన పనులను ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారు. ఒక విధంగా ప్రభుత్వ యంత్రాంగపు ప్రైవేటీకరణ ప్రక్రియ తెలియకుండానే జరుగుతున్నది. దానితో రెగ్యులర్ ఉద్యోగాలు లభించడం నేడు దాదాపు అసాధ్యమవుతుంది. దేశంలోని అత్యున్నత విద్యాసంస్థలుగా పేరొందిన ముంబై ఐఐటి, మద్రాస్ ఐఐటిలలోనే మూడవ వంతుకు పైగా పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు లభించడం లేదని వెల్లడవుతుంది. దేశంలో విద్యావంతులైన యువకులలో నిరుద్యోగం ఎటువంటి సంక్షోభకరంగా మారుతుందో ఈ ధోరణి వెల్లడి చేస్తున్నది. రెగ్యులర్ ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యావంతులు సైతం అసంఘటిత ఉద్యోగులుగా మారిపోతున్నారు. లేనిపక్షంలో స్వయం ఉపాధి పేరుతో నిలకడలేని ఉపాధి అవకాశాలను వెతుక్కుంటున్నారు. ప్రపంచంలోనే యువకులైన శ్రామికులు అత్యధికంగా ఉన్న దేశంగా భారత్‌ను చెప్పుకుంటూ వస్తున్నాము.

## వేసవిలో వచ్చే తలనొప్పికి ఇలా చెక్...!



ప్రస్తుత కాలంలో చాలా మందికి రకరకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మారుతున్న జీవన విధానం , తీసుకునే ఆహారంలో మార్పులు, పలు కారణాల వల్ల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ఇకపోతే జీవన శైలిలో మార్పులు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని నిపుణులు సైతం సూచిస్తున్నారు. ముఖ్యంగా వేసవికాలం వచ్చిందంటే చాలు చాలామంది విపరీతమైన తలనొప్పితో బాధపడుతూ ఉంటారు. కొద్దిసేపు అలా ఎండలో తిరిగి వస్తారో లేదో ఇలా తలనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఒక్కొక్కసారి తీవ్రమైన నొప్పి మరింత బాధపెడుతుంది. ఇందులో రోగి తలనొప్పితో పాటు కడుపు సమస్యలు, వాంతులు, వికారం మొదలైన వాటితో బాధపడవచ్చు. ఇక మీరు కూడా తలనొప్పి, మైగ్రేన్ వంటి సమస్యలతో బాధపడుతున్నట్లయితే పొరపాటున కూడా వీటిని తీసుకోకండి.చాక్లెట్.. మైగ్రేన్ లేదా తలనొప్పి అధికంగా ఉండి బాధపడేవాళ్లు చాక్లెట్ అస్సలు తినకూడదు. చాక్లెట్లో కెఫిన్ , బీటా ఫెనీలేతైలమైన్ ఉంటాయి. అవి రక్తనాళాలలో ఉద్రిక్తతను కలిగించి, తలనొప్పికి దారితీస్తుంది. కాబట్టి తలనొప్పి అధికంగా ఉండేవారు చాక్లెట్ కి దూరంగా ఉండండి. కాఫీ.. సాధారణంగా మనకు తలనొప్పి వచ్చిందంటే టీ లేదా కాఫీ తీసుకోవడం చాలా మందికి అలవాటు.. కానీ కాఫీ తాగడం వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందని అనుకున్నా ..ఇది సరైన పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు.. కాఫీలో ఉండే కెఫిన్ మెదడు నరాల పనితీరుకు ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల మెదడులో రక్తప్రసరణ మందగించి మరింత తీవ్రమైన తలనొప్పికి దారితీస్తుంది. సిట్రస్ పండ్లు.. తలనొప్పి అధికంగా ఉన్నప్పుడు నారింజ, నిమ్మ, కివి వంటి నిమ్మ జాతి పండ్లను తీసుకోకూడదు. ఇది ఆరోగ్యానికి మంచిదే అయినా మైగ్రేన్ సమస్య ఉన్నప్పుడు తీసుకుంటే సమస్య మరింత ఎక్కువవుతుంది.

## అతి నిద్రతో భయంకరమైన నష్టాలు



అతి నిద్ర ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. మీరు 9 గంటల కంటే ఎక్కువ నిద్రపోతే ఇది సాధారణమైనది కాదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయంగా చెబుతున్నారు..ఇది నిద్ర రుగ్మత లేదా ఏదైనా ఇతర అనారోగ్య సమస్య కావొచ్చునని అంటున్నారు. డిప్రెషన్, మానసిక సమస్యలు, గుండె అసాధారణ రీతిలో కొట్టుకోవడం తదితర లక్షణాలు కనిపిస్తాయి. ఆలస్యంగా నిద్రపోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్, క్రానిక్ పెయిన్, స్లీప్ అప్నియా, నిద్రలేమి, హైపోథైరాయిడిజం, డిప్రెషన్ లేదా యాంగ్జయిటీ, కార్డియోవాస్క్యులార్ డిసీజ్ వంటి నిద్ర రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉంది. 8 గంటల కన్నా ఎక్కువ సమయం నిద్రపోయే వారిలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముప్పు అధికంగా ఉంటుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అతిగా నిద్రపోవటం వల్ల బరువు పెరుగుతారు. తలనొప్పి, వెన్ను నొప్పి వంటి సమస్యలు వస్తాయి. గుండె జబ్బులు, డయాబెటిస్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. శరీరం కొవ్వును ఎక్కువగా నిల్వ చేసుకుంటుంది. ఫలితంగా గుండె సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. అతిగా నిద్ర పోయే వారిలో డిప్రెషన్, తీవ్రమైన తలనొప్పి వంటి సమస్యలు వస్తాయంటున్నారు. అతిగా నిద్రపోయే వారిలో వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అంతేకాదు.. అతిగా నిద్రపోయేవారు విపరీతమైన అలసటను అనుభవిస్తారు. ఏ పనీ చేయబుద్ధి కాదు. చిన్న పని చేసినా అలసిపోతుంటారని నిపుణులు చెబుతున్నారు. 7-8 గంటలు నిద్రపోవడం చాలా ముఖ్యం. ఇది మిమ్మల్ని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచుతుంది. సరైన నిద్ర అనంతరం మేల్కొన్నప్పుడు, మీరు చాలా రిలాక్స్‌గా ఉంటారు. రోజంతా హాయిగా గడిచిపోతుంది. అతిగా నిద్రపోవటం వల్ల బరువు పెరుగుతారు. తలనొప్పి, వెన్ను నొప్పి వంటి సమస్యలు వస్తాయి. గుండె జబ్బులు, డయాబెటిస్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అతిగా నిద్ర పోయే వారిలో డిప్రెషన్, తీవ్రమైన తలనొప్పి వంటి సమస్యలు వస్తాయంటున్నారు. అతిగా నిద్రపోయే వారిలో వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అంతేకాదు.. అతిగా నిద్రపోయేవారు విపరీతమైన అలసటను అనుభవిస్తారు.

# వేడి నీటిని తాగితే కలిగే లాభాలు......



వేడి నీటిని తీసుకోవడం వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతి రోజూ వేడి నీటిని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.వేడి నీరు కండరాలు రిలీఫ్ అయ్యేలా చేస్తుంది. ఆర్థరైటిస్, కండరాల ఒత్తిడి వంటి పరిస్థితులతో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సాయపడుతుంది. ప్రభావిత ప్రాంతాలకు రక్త ప్రవాహాన్ని ప్రసరించేలా చేస్తుంది. వాపును తగ్గిస్తుంది.వేడి నీటిని తాగడం వలన ఆకలిని అణిచివేస్తుంది. బరువు తగ్గించడంలో వేడి నీరు సాయపడుతుంది. అదనంగా, శరీరంలో కొవ్వు నిల్వలను విచ్ఛిన్నం చేయడంలో సాయపడుతుంది. బరువు తగ్గడాన్ని సులభతరం చేస్తుంది.వేడి నీరు రక్త నాళాలను విస్తరించడంలో సాయపడుతుంది. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగుపరిచేలా చేస్తుంది. కణాలకు మెరుగైన ఆక్సిజన్, పోషకాల పంపిణీని అందిస్తుంది. అలాగే కణజాలాల నుంచి వ్యర్థాల తొలగింపుకు దారితీస్తుంది.తేనె, నిమ్మకాయతో కూడిన వేడి నీరు మంట, చికాకును తగ్గించడంలో సాయపడుతుంది. తద్వారా గొంతు నొప్పిని తగ్గిస్తుంది. గొంతును తేమగా ఉంచడంలో సాయపడుతుంది. అసౌకర్యం నుంచి ఉపశమనం అందిస్తుంది.వేడి నీరు ఆహార కణాల విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను ప్రోత్సహిస్తుంది. కడుపు కండరాలను విశ్రాంతి, ఉపశమనాన్ని కలిగిస్తుంది. మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

## కొలెస్ట్రాల్ సమస్యకి సూపర్ ఫుడ్స్...!



కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ ఇ తో పాటు మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవిమనకు ఎంతో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా ఎంతో దోహదపడతాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. చెడుకొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి ఎంతో దోహదపడతాయి.గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవాలి.నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.జనపనార విత్తనాలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్ తో పాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పని చేస్తాయి. కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో గుమ్మడి గింజలు కూడా చక్కగా పని చేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి.కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. నువ్వులకు కూడా కొలెస్ట్రాల్ ను తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. మంట, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి.కొలెస్ట్రాల్ ను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అవిసె గింజలు మనకు ఎంతగానో సహాయపడతాయి. వీటిని లిన్సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజలల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవిమనకు ఎంతో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా ఎంతో దోహదపడతాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. చెడుకొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి ఎంతో దోహదపడతాయి.గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవాలి. కొలెస్ట్రాల్ ను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఈ విత్తనాలు మనకు ఎంతగానో సహాయపడతాయి. ఈ విత్తనాల్లో ఫైబర్ తో పాటు శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య నుండి చాలా సులభంగా బయటపడవచ్చు.

## పాలలో ఇది కలిపి తాగితే చాలా ఆరోగ్యంగా ఉంటారు.....?




ఇసాబ్గోల్ ను పాలలో కలిపి తీసుకోవడం వల్ల శరీరం శుభ్రపడుతుంది. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియను మెరుగుపరచడంలో ఇసాబ్గోల్ మనకు సహాయపడుతుంది. ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల ప్రేగుల్లో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. బరువును అదుపులో ఉంచడంలో కూడా ఇసాబ్గోల్ మనకు సహాయపడుతుంది. దీనిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది.త్వరగా మనం తీసుకునే క్యాలరీల సంఖ్య తగ్గుతుంది. దీంతో మనం సులభంగా బరువు తగ్గవచ్చు.ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. హృదయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. దీనిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది. అలాగే ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది. అలాగే ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ లు మన దరి చేరకుండా ఉంటాయి. ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల ఇరిటెబుల్ బౌల్ సిండ్రోమ్ సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ఈ సమస్య వల్ల కలిగే పొత్తి కడుపులో నొప్పి, ఉబ్బరం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అలాగే చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా ఇసాబ్గోల్ మనకు సహాయపడుతుంది. పాలతో కలిపి దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. బరువును అదుపులో ఉంచడంలో కూడా ఇసాబ్గోల్ మనకు సహాయపడుతుంది. దీనిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది.త్వరగా మనం తీసుకునే క్యాలరీల సంఖ్య తగ్గుతుంది. దీంతో మనం సులభంగా బరువు తగ్గవచ్చు.ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. హృదయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. దీనిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది. అలాగే ఇసాబ్గోల్ ను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ లు మన దరి చేరకుండా ఉంటాయి.ఇసాబ్గోల్ ను పాలతో కలిపి తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ ఎక్కువగా ఉండడం వల్ల వచ్చే సమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది.

## పాషన్ ఫ్రూట్‌తో ఆరోగ్యం




పాషన్ ఫ్రూట్ ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్ ఎ అనేది చాలా పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఏ మన కంటి చూపును మెరుగుపరచడంలో చాలా బాగా సహాయపడుతుంది. ఈ పండు రేచీకటి, దృష్టి లోపం వంటి సమస్యలను చాలా ఈజీగా దూరం చేస్తుంది. ఈ పండు తినడం వల్ల మన ఎముకలు, దంతాలు ఎంతో దృఢంగా కూడా ఉంటాయి. అలాగే ఈ పండు తినడం వల్ల మన ఊపిరితిత్తులు ఎంతో బలోపేతమవుతాయి. అలాగే ఈ పండు తింటే శ్వాస సమస్యలు కూడా చాలా ఈజీగా తొలగిపోతాయి. ఈ పండు శరీరంలో వాపును తగ్గిస్తుంది. పాషన్ ఫ్రూట్ గుజ్జులో చాలా డైటరీ ఫైబర్ ఉంటుంది. ప్రతి ఆహారంలో ఫైబర్ కీలకమైన భాగం. ఇది జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరించడానికి, ప్రేగులను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ప్యాషన్ ఫ్రూట్ సీడ్స్‌లో ఉండే సమ్మేళనం మన ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం మధుమేహంతో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. ఇది చర్మం, దృష్టి, రోగనిరోధక వ్యవస్థకు ముఖ్యమైనది. ఇందులో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. పాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. పాషన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో సహాయపడే సమ్మేళనం. శరీర వ్యవస్థలను ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇది సెల్యులార్ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ పండులో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆరోగ్యకరమైన చర్మానికి సహాకరిస్తుంది.

## క్యాన్సర్‌ను అడ్డుకొనే సపోటా!



మనకు దొరికేటువంటి పండ్ల లో సపోటా పండు కూడా ఒకటి. ఈ సపోట ను తినడం వల్ల ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా జీర్ణ క్రియను మెరుగుపరచడమే కాకుండా ఎలాంటి పొట్ట నైన తగ్గించే గుణం ఉన్నది.సపోటా పండులో ముఖ్యంగా విటమిన్స్ పొటాషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి .సపోటా పండును రోజుకొకటి ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ క్రియ కూడా పెరుగు పడుతుంది. శరీరంలో ఉండేటువంటి అదనపు కేలరీలను సైతం కరిగించేలా చేస్తుంది. సపోటాలు కాస్త చెక్కెర గుణం ఎక్కువగానే ఉంటుంది.సపోటా కాయలో ఉండేటువంటి పోషకాలు జీర్ణా క్రియ క్యాన్సర్ ను అడ్డుకోవడంలో చాలా ఉపయోగపడుతుంది.. సపోటాలు తింటే శరీరానికి గ్లూకోజ్ బాగా లభిస్తుంది. ఇందులో ఉండేటువంటి ఫైబర్ వల్ల మలబద్ధక సమస్యను కూడా పరిష్కరిస్తుంది. సపోటా తినడం వల్ల తరచూ ఆకలి అనేది వేయదట. సపోటాలో ఉండేటువంటి విటమిన్స్ వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అలాగే ఎముకలని కూడా బలపరచడానికి సపోటా కాయలు చాలా ఉపయోగపడతాయి. కిడ్నీలోని రాళ్ళను ఏర్పడకుండా చేయడానికి సపోటా చాలా ఉపయోగపడుతుంది.. జట్టు రాలడం చుండ్రు వంటి సమస్యను కూడా తగ్గించడానికి ఈ సపోటా ఎక్కువగా ఉపయోగపడుతుందట. కడుపు సంబంధిత సమస్యలు ఉన్నవారు సపోటాను తినడం వల్ల మంచి ఉపయోగం ఉంటుంది.

# టిల్లన్నా ఇలాగైతే ఎల్లాగన్నా.. 'టికెటే కొనకుండా' ఫుల్ సాంగ్ రిలీజ్



స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ టిల్లు స్క్వేర్. డీజే టిల్లుకు సీక్వెల్‌గా వచ్చిన ఈ మూవీ విడుదలైన మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.100కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. ఈ మూవీకి టాక్ బాగుండడంతో ప్రేక్షకులు ఎగబడి మరి ఈ సినిమాకు వెళుతున్నారు. ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీ నుంచి చిత్రయూనిట్ క్రేజీ అప్‌డేట్ పంచుకుంది.

ఈ మూవీ నుంచి తాజాగా టికెటే కొనకుండా సాంగ్ ఫుల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. రాధికతో వంచాయితీ ముగిశాక లిల్లీ(అనుపమ పరమేశ్వరన్)తో ప్రేమలో పడతాడు టిల్లు. ఈ నేపథ్యంలోనే పాట సాగుతుంది. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించగా.. రామ్ మిరియాల పాడడంతో పాటు సంగీతం అందించాడు. మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటించిన ఈ చిత్రంను మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీ చరణ్ పాకాల, రామ్ మిరియాల సాంగ్స్, తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. ప్రిన్స్, మురళీధర్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.



# సర్‌ప్రైజ్‌ల సమాహారం..

## హనుమంతుడి ప్రేరణగా మహేశ్ పాత్రను డిజైన్ చేసిన రాజమౌళి!

ఎమోషన్స్‌ను పండించడంలో రాజమౌళి మాస్టర్. టెక్నికల్‌గా ఆయన సినిమాలు బాగుంటాయనే చాలామంది అనుకుంటుంటారు. నిజానికి భావోద్వేగాల ఆవిష్కరణే ఆయన ప్రధాన బలం. 'స్టూడెంట్ నంబర్ 1' నుంచి 'ఆర్ఆర్ఆర్' వరకు ఆయన సినిమాలన్నీ భావోద్వేగ ప్రయాణాలే. రానున్న మహేశ్ సినిమా కూడా కథాపరంగా ఉద్వేగపూరితంగానే ఉంటుందని టాక్ నడుస్తున్నది. దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ రాసిన ఓ నవల ఆధారంగానే ఈ కథను రాయడం జరిగిందని రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ కథ విషయంలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని సమాచారం. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే నిధి, నిక్షేపాల వేటగా ఈ సినిమా రూపొందనున్నట్టు బయట టాక్ నడుస్తున్నది. ఇక మహేశ్ పాత్ర విషయంలో ఆసక్తికరమైన వార్త ఒకటి వెలుగు చూసింది. హనుమంతుడ్ని ప్రేరణగా తీసుకొని రాజమౌళి ఆ పాత్రను డిజైన్ చేశారట. అలాగే మహేశ్ లుక్‌ని కూడా డిఫరెంట్‌గా ప్లాన్ చేశారట. కథాపరంగా ఇందులో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఆ ఎపిసోడ్ కోసమే మహేశ్‌బాబు గడ్డం పెంచి రగ్గ్‌డ్‌గా మారారని వినికిడి. ప్రీప్రొడక్షన్ వర్క్ పూర్తికావచ్చిన ఈ సినిమాకు సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మిగతా వివరాలు తెలియాల్సివుంది.

# వేసవిలో వినోదాల జల్లు

అల్లరి నరేష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆ ఒక్కటి అడక్కు'. మల్లి అంకం దర్శకుడు. చిలకా ప్రొడక్షన్స్ పతాకంపై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. మే 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమా ఉభయ తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సొంతం చేసుకుంది. రెండు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. 'ఆద్యంతం వినోదాత్మకంగా సాగే చిత్రమిది. జ్యోతిష్యం నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. తాను వలచిన అమ్మాయిని పెళ్లి చేసుకునే క్రమంలో ఓ యువకుడికి ఎదురైన సంఘటనలేమిటన్నదే సినిమా కథాంశం' అని చిత్ర బృందం పేర్కొంది. వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సూర్య, సంగీతం: గోపీసుందర్, సహ నిర్మాత: భరత్ లక్ష్మీపతి, దర్శకుడు: మల్లి అంకం.





# తెలుగులో అరంగేట్రానికి సిద్ధం?

'ప్రేమలు' చిత్రంతో యువతరం హృదయాలను దోచుకుంది మలయాళీ సోయగం మమితా బైజు. చూడముచ్చటైన రూపం, చక్కటి అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించింది. 'ప్రేమలు' తెలుగు వెర్షన్ కూడా అద్భుతమైన ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ భామకు తెలుగులో కూడా భారీ ఆఫర్లొస్తున్నాయట. తాజా సమాచారం ప్రకారం విజయ్ దేవరకొండ సరసన మమితా బైజు నటించనుందని వినికిడి. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. కొద్ది మాసాల క్రితం ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. తొలుత ఈ చిత్రంలో శ్రీలీలను కథానాయికగా తీసుకున్నారు. అనివార్య కారణాల వల్ల ఆమె తప్పుకున్నట్లు తెలిసింది. ఇప్పుడా స్థానంలో మమిత బైజుని కథానాయికగా ఖరారు చేయబోతున్నారని సమాచారం.

# అదానీ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు....!




న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ బీమా సంస్థ 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'కు అదానీ గ్రూప్‌లో ఉన్న పెట్టుబడుల విలువ గత ఆర్థిక సంవత్సరంలో 59 శాతం పుంజుకుంది. అమెరికన్ షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత అదానీ గ్రూప్ నమోదిత కంపెనీల షేర్ల విలువ భారీగా పతనమైన విషయం తెలిసిందే. ఫలితంగా ఎల్ఐసీ రాబడి సైతం అదే స్థాయిలో కుంగింది. ఎట్టకేలకు ఆయా కంపెనీల షేర్లు తిరిగి పుంజుకోవటంతో ఎల్ఐసీ పెట్టుబడులకు 2023–24లో మంచి ప్రతిఫలాలు దక్కాయి. అదానీ గ్రూప్ సంస్థల్లో ఎల్ఐసీ పెట్టుబడుల విలువ 2023 మార్చి 31 నాటికి రూ.38,471 కోట్లుగా ఉంది. స్టాక్ ఎక్స్ఛేంజీల డేటా ప్రకారం.. 2024 మార్చి 31 నాటికి అది రూ.61,210 కోట్లకు పెరిగింది. హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్‌పై అనేక ఆరోపణలు వచ్చిన విషయం తెలిపిందే. దీంతో ఆ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలన్న ఎల్ఐసీ నిర్ణయంపైనా అనేక అనుమానాలు తలెత్తాయి. ఫలితంగా పలు నియంత్రణా సంస్థలు దీనిపై తనిఖీలు నిర్వహించాయి. తీవ్ర విమర్శల నేపథ్యంలో అదానీ గ్రూప్‌నకు చెందిన రెండు కీలక కంపెనీలైన అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ నుంచి ఎల్ఐసీ కొంతమేర పెట్టుబడులను తగ్గించుకుంది. ఆ రెండు కంపెనీల షేర్లు వరుసగా గత ఆర్థిక సంవత్సరంలో 83 శాతం, 68.4 శాతం పుంజుకోవడం గమనార్హం. అయినప్పటికీ.. మిగిలిన సంస్థల్లోని ఎల్ఐసీ పెట్టుబడులు 59 శాతం పుంజుకుంది. మరోవైపు అదానీ షేర్లు కుంగిన సమయంలో విదేశీ ఇన్వెస్టర్లయిన ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అబుదాబి ఐహెచ్‌సీ, ఫ్రాన్స్ టోటల్‌ఎనర్జీస్, అమెరికా జీక్యూజీ ఇన్వెస్ట్‌మెంట్ కలిపి దాదాపు రూ.45,000 కోట్లు పెట్టుబడిగా పెట్టాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లోని ఎల్ఐసీ పెట్టుబడుల విలువ వార్షిక ప్రాతిపదికన రూ.8,495.31 కోట్ల నుంచి రూ.14,305 కోట్లకు చేరింది. అదానీ పోర్ట్స్ విషయంలో ఈ మొత్తం రూ.12,450.09 కోట్ల నుంచి రూ.22,776.89 కోట్లకు పెరిగింది. అదానీ గ్రీన్ విలువ ఏడాదిలోనే రెండింతలు పెరిగి రూ.3,937.62 కోట్లకు ఎగబాకింది. ఇదే తరహాలో అదానీ టోటల్ గ్యాస్, అంబుజా సిమెంట్స్, ఏసీసీ పెట్టుబడులు సైతం పుంజుకున్నాయి.

# జనరల్ టికెట్ కోసం క్యూలో నిలబడుతున్నారా.?

# అయితే మీకో గుడ్ న్యూస్....




భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైలు నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. నేటికీ రోజూ లక్షలాది మంది సాధారణ టిక్కెట్లపై ప్రయాణిస్తున్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంది. ఇప్పుడు భారతీయ రైల్వే కొన్ని మార్పులు చేసేందుకు సిద్ధమవుతోంది. దేశంలోని సాధారణ టిక్కెట్‌లపై ప్రయాణించే కోట్లాది మందికి గొప్ప ఉపశమనం కలిగించే సాధారణ టిక్కెట్‌ల చెల్లింపుకు సంబంధించి రైల్వే ఇటీవల కొత్త భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైలు నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. నేటికీ రోజూ లక్షలాది మంది సాధారణ టిక్కెట్లపై ప్రయాణిస్తున్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంది. ఇప్పుడు భారతీయ రైల్వే కొన్ని మార్పులు చేసేందుకు సిద్ధమవుతోంది. దేశంలోని సాధారణ టిక్కెట్‌లపై ప్రయాణించే కోట్లాది మందికి గొప్ప ఉపశమనం కలిగించే సాధారణ టిక్కెట్‌ల చెల్లింపుకు సంబంధించి రైల్వే ఇటీవల కొత్త నిబంధనలను ప్రకటించింది. ఈ నిబంధన ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. రైలు టిక్కెట్ సదుపాయాన్ని యూపీఐకి లింక్ చేసింది. దీనిలో ఇప్పుడు ప్రయాణీకుడు యూపీఐ ద్వారా సాధారణ టిక్కెట్‌ను కొనుగోలు చేయవచ్చు. రైల్వే ఈ కొత్త సేవలో ప్రజలు రైల్వే స్టేషన్లలో ఉన్న టికెట్ కౌంటర్లలో కోడ్ ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. రైల్వేల ద్వారా డిజిటల్ చెల్లింపుల ప్రచారం ప్రతిరోజు టికెట్ కౌంటర్‌లో సాధారణ టిక్కెట్‌లను కొనుగోలు చేసే ప్రజలకు చాలా ఉపశమనం కలిగించనుంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపు డబ్బును కోల్పోయే సమస్య నుండి ప్రజలకు ఉపశమనం అందిస్తుంది. అలాగే టిక్కెట్ కౌంటర్ వద్ద ఎక్కువసేపు కనిపించే రద్దీ కూడా ఇప్పుడు తగ్గుముఖం పట్టనుంది. టికెట్ కౌంటర్ వద్ద ఉన్న ఉద్యోగి నగదు ఏర్పాటు చేయడంలో సమయాన్ని ఆదా చేస్తాడు. డిజిటల్ చెల్లింపుతో ప్రజలు తక్కువ సమయంలో టిక్కెట్లను పొందుతారు. భారతీయ రైల్వేలలో రిజర్వేషన్ టిక్కెట్లు రెండు విధాలుగా అందుబాటులో ఉన్నాయి.

# జూన్‌లో ఫోర్స్ ఎస్ యూవీ 5-డోర్ గురా?



ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోర్స్ మోటార్స్ తన 5–డోర్ వర్షన్ గురా? ఎస్‌యూవీ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసింది. 2022 నుంచి ఫోర్స్ మోటార్స్ తన ఎస్ యూవీ 5–డోర్ గురా? తయారీపై ఫోకస్ చేస్తున్నది. 3–డోర్ వర్షన్ తో 425 ఎంఎం లాంగర్ వీల్ బేస్ కలిగి ఉంటుంది. వచ్చే జూన్ లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నదని తెలుస్తున్నది. ఫోర్స్ గురా? 5–డోర్ కారు ధర రూ.16 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుందని భావిస్తున్నారు. 3–డోర్ గురా? కారు ధర ప్రస్తుతం రూ.5.10 లక్షల (ఎక్స్ షోరూమ్)కు లభిస్తుంది. మహీంద్రా థార్ 5–డోర్, మారుతి జిమ్నీ కార్లకు 5–డోర్ ఫోర్స్ గురా? గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు. 3–డోర్ గురా? మాదిరిగానే ఉన్నా 5–డోర్ గురా? మోడల్ కారులో కొన్ని మార్పులు చేశారు. న్యూ స్వ్కేర్ షేప్డ్ హెడ్ ల్యాంప్ యూనిట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, సిగ్నేచర్ టూ స్లాట్ గ్రిల్లె ఉంటాయి. 18–అంగుళాల డైమండ్ కట్ డ్యుయల్ టోన్ అల్లాయ్ వీల్స్, 3–డోర్ గురా?లో మాదిరిగా 16–అంగుళాల వీల్స్ కంటే 2–ఎక్స్ ట్రా రేర్ డోర్స్, ఫ్రంట్ అండ్ రేర్‌లో న్యూ బంపర్లు, టెయిల్ గేట్ మౌంటెడ్ స్పేర్ వీల్, లాడర్, స్నూర్ కెల్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఇంటీరియర్‌గా డార్క్ గ్రే కలర్ క్యాబిన్ థీమ్, లాంగ్ వీల్ బేస్, డాష్ బోర్డుపై 7–అంగుళాల టచ్ స్క్రీన్ సిస్టమ్, ఫ్రంట్ అండ్ రేర్ (సెకండ్ రో) పవర్ విండోస్, మల్టీపుల్ వెంట్స్ తోపాటు మాన్యువల్ ఏసీ, డ్యుయల్ ఎయిర్ బ్యాగ్స్, రివర్స్ కెమెరా, రేర్ పార్కింగ్ సెన్సర్ వంటి సేఫ్టీ ఫీచర్లు జత చేశారు. ఫోర్స్ 5–డోర్ గురా? 2.6 లీటర్ల డీజిల్ ఇంజిన్ తో వస్తుంది. ఈ ఇంజిన్ 90 పీఎస్ విద్యుత్, 250 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. మెర్సిడెస్ బెంజ్ నుంచి ఈ ఇంజిన్ వినియోగిస్తున్నారు. ఫోర్ వీల్ డ్రైవ్ ట్రైన్ విత్ 5–స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిసన్, లో రేంజ్ ట్రాన్స్ పర్ కేస్, 5–డోర్ ఫోర్స్ గురా? డ్రైవర్ సీటు పక్కన సెంట్రల్ కన్సోల్‌పై 4డబ్ల్యూడీ నాబ్ తదితర ఫీచర్లు ఉంటాయి.

# టీసీఎస్ అదుర్స్..!




మార్చి 31తో ముగిసిన 2023–24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి (క్యూ4) టాటా కన్సల్టెన్సీ సర్వీసెస (టీసీఎస్) ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను మించి నమోదయ్యాయి. కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 9 శాతం వృద్ధితో రూ.12,434 కోట్లకు చేరుకుంది. సమీక్షా కాలానికి లాభాల మార్జిన్లు పుంజుకోవడంతో పాటు భారత మార్కెట్లో కంపెనీ బలమైన పనితీరు కనబర్చడం ఇందుకు ప్రధానంగా దోహదపడింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ నికర లాభం రూ.11,392 కోట్లుగా ఉంది. కాగా, ఈ క్యూ4లో టీసీఎస్ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.5 శాతం పెరిగి రూ.61,237 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే త్రైమాసికానికి గడించిన ఆదాయం రూ.60,583 కోట్లుగా ఉంది. మరిన్ని ముఖ్యాంశాలు. ఈ కాలానికి కొత్తగా 1,320 కోట్ల డాలర్ల విలువైన కొత్త ఆర్డర్లను దక్కించుకున్నట్లు టీసీఎస్ వెల్లడించింది. కంపెనీ త్రైమాసిక ఆర్డర్లలో ఇప్పటి వరకిదే అత్యధిక విలువ. గత ఆర్థిక సంవత్సరానికి మొత్తానికి లభించిన ఆర్డర్ల విలువ 4,270 కోట్ల డాలర్లుగా నమోదైంది. 2023–24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి సంస్థ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 9 శాతం పెరిగి రూ.45,908 కోట్లకు ఎగబాకింది. ఆదాయం 6.8 శాతం వృద్ధితో రూ.2,40,893 కోట్లకు పెరిగింది. బీఎస్ఎన్ఎల్‌తో రూ.15,000 కోట్లకు పైగా డీల్ కుదిరిన నేపథ్యంలో భారత మార్కెట్ వ్యాపార ఆదాయం 38 శాతం పెరిగింది. దాంతో కంపెనీ మొత్తం ఆదాయంలో భారత మార్కెట్ వాటా 6.7 శాతానికి పెరిగింది. 2022–23 క్యూ4లో ఈ వాటా 5 శాతంగా నమోదైంది. కంపెనీకి అతిపెద్ద మార్కెట్ అయిన ఉత్తర అమెరికా ఆదాయం మాత్రం ఈ క్యూ4లో 2.3 శాతం తగ్గింది. దాంతో మొత్తం ఆదాయంలో ఈ మార్కెట్ వాటా 52.4 శాతం నుంచి 50 శాతానికి తగ్గింది. జూ క్యూ4లో ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు మరింత తగ్గి 12.5 శాతానికి పరిమితమైనట్లు కంపెనీ తెలిపింది. క్యూ3లో ఇది 13.3 శాతంగా నమోదైంది. గడిచిన త్రైమాసికానికి నమోదైన లాభాల మార్జిన్, కొత్త ఆర్డర్లు కంపెనీ వ్యాపార విధాన పటిష్ఠత, కార్యకలాపాల నిర్వహణ శ్రేష్ఠతను ధ్రువీకరిస్తుంది. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో కంపెనీ సేవల పోర్టుఫోలియో, ఆవిష్కరణల సామర్థ్యం, ఆలోచనతో కూడిన నాయకత్వం ద్వారా మేం మా కస్టమర్లతో మరింత సన్నింతగా పనిచేయడంతో పాటు వారి కీలక ప్రాధాన్యాలను అమలు చేయడంలో తోడ్పడుతున్నాం.

# మార్చిలో ఎంఎఫ్‌లు

# డీలా 16 శాతం తగ్గిన పెట్టుబడులు..!


న్యూఢిల్లీ: గత నెల(మార్చి) ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు నీరసించాయి. జనవరితో పోలిస్తే 16 శాతం క్షీణించి రూ. 22,633 కోట్లకు పరిమితమయ్యాయి. ఈక్విటీ ఆధారిత పథకాలకు ఫిబ్రవరిలో రూ. 26,866 కోట్ల పెట్టుబడులు లభించాయి. అయితే వరుసగా 37వ నెలలోనూ ఈక్విటీ ఎంఎఫ్‌లకు ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడులు లభించినట్లు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్(యాంఫీ) మార్చి గణాంకాలు పేర్కొన్నాయి. వీటి ప్రకారం థిమాటిక్ ఫండ్స్, కొత్త ఫండ్ ఆఫరింగ్స్(ఎన్ఎఫ్‌వోలు) ఇందుకు సహకరించాయి. ప్రధానంగా సిప్ నెలవారీ పెట్టుబడులు మార్చిలో రూ. 19,270 కోట్లకు చేరడం మద్దతిచ్చింది. ఫిబ్రవరిలో ఇవి రూ. 19,187 కోట్లుగా నమోదయ్యాయి. మార్చిలో హైబ్రిడ్ ఫండ్స్ రూ. 5,584 కోట్ల పెట్టుబడులను ఆకట్టుకున్నాయి. ఇక మార్చితో ముగిసిన గతేడాది(2023–24) అంతక్రితం ఏడాదితో పోలిస్తే సిప్ పెట్టుబడులు 28 శాతం వృద్ధితో రూ. 2 లక్షల కోట్లను తాకాయి. రుణ పథకాల నుంచి అత్యధికంగా రూ. 1.98 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి. మార్చిలో మొత్తం ఫండ్స్ పరిశ్రమ నుంచి




రూ. 1.6 లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కి మళ్లాయి. ఇందుకు ముందస్తు పన్ను చెల్లింపులు, మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ అధిక విలువలకు చేరడం కారణమయ్యాయి. ఇక ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని నికర ఆస్తుల విలువ(ఏయూఎం) ఫిబ్రవరిలో నమోదైన రూ. 54.54 లక్షల కోట్ల నుంచి మార్చికల్లా రూ. 53.4 లక్షల కోట్లకు వెనకడుగు వేసింది.

# హెల్త్ డ్రింక్స్ కేటగిరి నుంచి బోర్న్‌విటాను తొలగించండి..

# కేంద్ర సర్కార్ కీలక ఆదేశాలు




హెల్త్ డ్రింక్స్‌పై పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ–కామర్స్ కంపెనీలకు సలహా ఇచ్చింది. హెల్త్ డ్రింక్ కేటగిరీలో బోర్న్‌విటా, ఇతర పానీయాలను చేర్చకూడదని మంత్రిత్వ శాఖ కంపెనీలకు సూచినలు జారీ చేసింది. అన్ని ఇ–కామర్స్ కంపెనీలు తమ ప్లాట్‌ఫారమ్‌లలోని బోర్న్‌విటాతో సహా తమ వెబ్‌సైట్‌ల నుండి ఆరోగ్యకరమైన పానీయాల కేటగిరి నుంచి తొలగించాలని మంత్రిత్వ శాఖ సూచించింది. హెల్త్ డ్రింక్స్‌పై పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ–కామర్స్ కంపెనీలకు సలహా ఇచ్చింది. హెల్త్ డ్రింక్ కేటగిరీలో బోర్న్‌విటా, ఇతర పానీయాలను చేర్చకూడదని మంత్రిత్వ శాఖ కంపెనీలకు సూచినలు జారీ చేసింది. అన్ని ఇ–కామర్స్ కంపెనీలు తమ ప్లాట్‌ఫారమ్‌లలోని బోర్న్‌విటాతో సహా తమ వెబ్‌సైట్‌ల నుండి ఆరోగ్యకరమైన పానీయాల కేటగిరి నుంచి తొలగించాలని మంత్రిత్వ శాఖ సూచించింది.

# వాహన ఎగుమతులు 5.5% తగ్గాయ్....!



**న్యూఢిల్లీ :** మనదేశం నుంచి గత ఆర్థిక సంవత్సరం (2023–24)లో 44,00,492 వాహనాలు విదేశీ విపణులకు ఎగుమతి అయ్యాయని వాహన తయారీదారుల సమాఖ్య (సియామ్) తెలిపింది. 2022–23లో ఎగుమతి అయిన 47,61,299 వాహనాలతో పోలిస్తే, ఈ సంఖ్య 5.5% తక్కువ. పలు విదేశీ విపణులు ఆర్థిక ఒత్తిళ్లలో ఉండటమే ఇందుకు కారణమని సియామ్ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ పేర్కొన్నారు. 'మన దేశం నుంచి వాణిజ్య వాహనాలు, ద్విచక్రవాహనాలు ఎక్కువగా ఎగుమతి అయ్యే కొన్ని దేశాలు, విదేశీ మారకపు ద్రవ్యానికి సంబంధించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అందువల్లే వాహన దిగుమతులను అవి తగ్గించుకున్నాయి. జనవరి–మార్చి త్రైమాసికంలో పరిస్థితి కొంత మారింది. ద్విచక్రవాహన ఎగుమతులు ఆశాజనకంగా ఉన్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితులు మెరుగు పడతాయని ఆశిస్తున్నాం' అని అన్నారు. 2022–23తో పోలిస్తే, గత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య వాహనాలు, ద్విచక్ర, త్రిచక్ర వాహన ఎగుమతులు తగ్గితే, ప్రయాణికుల వాహన (కార్లు, ఎస్‌యూవీలు, వ్యాన్లు) ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో 2,80,712 వాహనాల ఎగుమతితో మారుతీ సుజుకీ ఇండియా అగ్రస్థానంలో నిలిచింది. 2022–23లో ఈ సంస్థ 2,55,439 వాహనాలు ఎగుమతి చేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఎగుమతులు 1,53,019 నుంచి 1,63,155కు పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో కియా ఇండియా 52,105, ఫోక్స్‌వ్యాగన్ 44,180, నిస్సాన్ 42,989, హోండా కార్స్ 37,589 వాహనాలను ఎగుమతి చేశాయి. 2022–23లో ఎగుమతి అయిన 47,61,299 వాహనాలతో పోలిస్తే, ఈ సంఖ్య 5.5% తక్కువ. పలు విదేశీ విపణులు ఆర్థిక ఒత్తిళ్లలో ఉండటమే ఇందుకు కారణమని సియామ్ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ పేర్కొన్నారు. 'మన దేశం నుంచి వాణిజ్య వాహనాలు, ద్విచక్రవాహనాలు ఎక్కువగా ఎగుమతి అయ్యే కొన్ని దేశాలు, విదేశీ మారకపు ద్రవ్యానికి సంబంధించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అందువల్లే వాహన దిగుమతులను అవి తగ్గించుకున్నాయి. జనవరి–మార్చి త్రైమాసికంలో పరిస్థితి కొంత మారింది.

గరుడ వార్త



# భయం వద్దు.. రాజ్యాంగాన్ని మార్చబోం

న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని మళ్లీ అధికారంలోకి తెస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తుందంటూ ప్రతిపక్షాలు ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెం దిన దేశంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్షమని ఆయన ప్రకటించారు.



ఒక ఆంగ్ల వార్తాసంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ వికసిత భారత్ సాధనకు తాను చేపట్టనున్న చర్యలను గురించి వివరించారు. నాకు భారీ ప్రణాళికలు ఉన్నాయని చెబితే ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. ఎవరినీ భయపెట్టే నిర్ణయాలు తీసుకోను. దేశ సమగ్రాభివృద్ధికి కోసమే నిర్ణయాలు తీసుకుంటాను. పైగా..మేమంగా చేసేశామని ప్రభుత్వాలు చెబుతుంటాయి. కాని..నేనంతా చేసేశానని నేను భావించను. సరైన దిశలో నేను అన్నీ చేయడానికి ప్రయత్నించాను.. నేను ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మ న దేశానికి అవసరాలు చాలా ఉన్నాయి. ప్రతి కుటుంబం కలలను ఎలా నెరవేర్చగలను..అందుకే ఇది ఒక ట్రెయిలర్ అని మాత్రమే అంటున్నానుఅని ప్రధాని తెలిపారు. విజన్ 2047 గురించి మాట్లాడుతూ..వికసిత భారత్ ప్రాజెక్టు పనులు గత రెండేళ్లుగా నడుతుస్తున్నాయని ఆయన వెల్లడించారు.

తదుపరి పర్యాయం బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి 100 రోజుల కోసం తానే లక్ష్యాలను నిర్దేశించుకున్నానని ఆయన చెప్పారు.

దేశవ్యాప్తంగా ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కోరానని, రానున్న 25 సంవత్సరాలలో తాము ఎటువంటి భారత్‌ను చూడాలనుకుంటున్నామో 15 లక్షల మందికి పైగా తనకు సూచనలు అందచేశారని, యూనివర్సిటీలు, ఎన్‌డిఓలు, 15-20 లక్షల మందిని నుంచి అభిప్రాయలు తీసుకున్నానని ఆయన చెప్పారు. 2047లో మనం 100 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటామని, దాన్ని స్ఫూర్తిగా తీసుకుని కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని మైలురాయిని చేరుకోవలసి ఉంటుందని ఆయన చెప్పారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు విఫల కాంగ్రెస్ నమూనాకు, తన పనితీరును చూపి న బిజెపి నమూనాకు మధ్య తేడాను గుర్తించి ఎంపిక చేసుకునే అవకాశాన్ని ఓటరుకు కల్పిస్తున్నాయని మోడీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు 5, 6 దశాబ్దాలు పనిచేశాయని, తాను కేవలం 10 ఏళ్లు మాత్రమే పనిచేశానని ఆయన చెప్పారు. ఏ రంగంలో పోలికలు చూసినా కొన్ని లోపాలు ఉండడం సహజమేనని, అయితే మన ప్రయత్నంలో లోపాలు ఉండరాదని ఆయన చెప్పారు.

**ఓటమి భయంతోనే ఆరోపణలు**

లోక్‌సభ ఎన్నికలలో తమకు సమాన అవకాశాలు దక్కడం లే దని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రధాని మోడీ తోసిపుచ్చారు. ఇవి ఓటమి భయంతో చేస్తున్న ఆరోపణలని ఆయన వ్యాఖ్యానించారు. సంస్థలకు సంబంధించిన చట్టాలు తాను అధికారంలోకి రాకముందు నుంచి ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ప్రభుత్వం దుర్వినియో గం చేస్తోందన్న ఆరోపణలను ఆయన ఖండించారు. కేవలం 3 శాతం కేసులు మాత్రమే రాజకీయ నాయకులపై ఉన్నాయని, గతంతో పోలిస్తే గత పదేళ్లలో అత్యధిక మొత్తంలో నగదును ఇడి జప్తు చేసుకుందని ఆయన తెలిపారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన చట్టాలేవీ తన ప్రభుత్వం చేయలేదని ఆయన చెప్పారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే త్రిసభ్య కమిటీలో ప్రతిపక్ష నాయకుడికి కూడా చోటు కల్పిస్తూ తన ప్రభుత్వం బిల్లు ఆమోదించిందని మోడీ గుర్తు చేశారు. నేడు ఎన్నికల కమిషన్ ఏర్పడితే అందులో ప్రతిపక్షం కూడా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ప్రధాన మంత్రి ఫైలుపై సంత కం పెట్టి ఎన్నికల కమిషన్‌ను నియమించేవారని, ప్రధాని కుటుంబానికి సన్నిహితంగా ఉండే వ్యక్తులు ఎన్నికల కమిషనర్లు అయ్యేవారని మోడీ ఆరోపించారు. పదవి అయిపోయిన తర్వాత రాజ్యసభ టికెట్లు, మంత్రి పదవులలో వారిని నియమించేవారని ఆయన అన్నారు. ఎన్నికలలో ఓడిపోతామన్న భయంతోనే ప్రతిపక్షాలు సాకులు వెతుకుతున్నాయని ఆయన ఆరోపించారు.

ఆడలేనమ్మ మద్దెలు ఓడు అన్నట్లు ప్ర తిపక్షాలు ఇవిఎంలను సాకుగా చూపుతున్నాయంటూ మోడి చురకలు అంటించారు. ప్రతిపక్ష నాయకులను జైళ్లకు పంపుతున్నారంటూ వారు చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ ఎంత మంది ప్రతిపక్ష నాయకులు జైలుకు వెళ్లారంటూ ప్రశ్నించారు. ఈ ప్రతిపక్ష నాయకులే ప్రభుత్వాన్ని నడుపుతున్నారా అంటూ ఆయన నిలదీశారు. వారిని పాపభయం వెంటాడుతోందని, నిజాయితీపరులకు భయం ఎందుకు ఉంటుందని ఆయన ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిగా(గుజరాత్) ఉ న్నపుడు తన హోం మంత్రి(అమిత్ షా)ని జైలులో పెట్టారని ఆయన గుర్తు చేశారు. 2014కు ఇడి రూ. 5,000 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసిందని, కాని తన ప్రభుత్వం గత 10 ఏళ్లలో రూ. 1 లక్ష కోట్ల ఆస్తులను జప్తు చేసిందని మోడీ వెల్లడించారు. ఇడి నమోదు చేసిన అన్ని కేసులలో కేవలం 3 శాతం మాత్రమే రాజకీయ నాయకులకు చెందినవని, మిగిలిన వారెవరికీ రాజకీయాలతో సంబంధం లేదని ఆయన చెప్పారు.

**బాండ్ల రద్దుతో మళ్లీ నల్ల ధన ప్రవాహం**

ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ప్రధాని మోడీ స్పందిస్తూ నిజాయితీగా ఆలోచించిన పక్షంలో ప్రతి ఒక్కరూ ఇందుకు పశ్చాత్తాపం చెందుతారని వ్యాఖ్యానించారు. నల్ల ధనం వాడకాన్ని ఎదుర్కొనేందుకే తన ప్రభుత్వం ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. బాండ్ల గురించి ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపికి వేల కోట్ల రూపాయల నిధులు సమకూరాయన్న విమర్శను ఆయన తిప్పికొట్టారు. మనీ లాండరింగ్ కేసులు ఎదుర్కొన్న తర్వాత 16 కంపెనీలు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశాయని మోడీ చెప్పారు. అయితే వాటిలో 63 శాతం విరాళాలు బిజెపియేతర పార్టీలకే వెళ్లాయని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ముస్లిం లీగ్ నకలుగా గతంలో అభివర్ణించిన ప్రధాని మోడీ ఆ మేనిఫెస్టో వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడ్డారు. దేశానికి చెందిన మొదటిసారి ఓటరు ఆశలను నాశనం చేస్తుందని ఆయన చెప్పారు.

# గుజరాత్‌లో కేజ్రీవాల్ భార్య ప్రచారం.. 40 మందితో ఆప్ స్టార్ ప్రచారకర్తల జాబితా




న్యూఢిల్లీ: గుజరాత్‌లో లోక్‌సభ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) విడుదల చేసింది. లిక్కర్ పాలసీ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, సీనియర్ ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌తోపాటు కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భవంత్ మాన్ సింగ్ ఈ జాబితాలో ఉన్నారు. గుజరాత్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఎన్నికల కమిషన్ (ఈసీ)కు ఆప్ సమర్పించింది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్ పేర్లు కూడా ఉన్నాయి. అయితే రాజ్యసభ సభ్యులైన హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్ పేర్లు జాబితాలో మిస్ అయ్యాయి. కాగా, గుజరాత్‌లోని 26 లోక్‌సభ స్థానాలకుగాను కేవలం రెండు సీట్లలో ఆప్ పోటీ చేస్తున్నది. బరూచ్ నుంచి చైతర్ వాసవ్, భావ్‌నగర్ నుంచి ఉమేష్ మక్వానాను బరిలోకి దింపింది. 'ఇండియా' బ్లాక్‌తో సీట్ల పంపిణీ కారణంగా మిగతా 24 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి వదిలేసింది.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్.. 29కి చేరిన మృతుల సంఖ్య



ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఎన్‌కౌంటర్ జరుగుతున్న ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు చెందిన మరికొన్ని మృతదేహాలు లభ్యమయ్యాయి. ముందుగా 18 మంది మరణించినట్లుగా వెల్లడించిన పోలీసులు.. మరో 11 మృతదేహాలు లభ్యం కావడంతో మృతుల సంఖ్య 29కి చేరినట్లు ప్రకటించారు. కాంకేర్ జిల్లా కల్పర్ అడవిలో భద్రతాబలగాలకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తూటాల వర్షం కురుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటికే 29 మంది మావోయిస్టులు మృతి చెందగా.. ఎదురుకాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. చోటి బిటీయా పోలీసు స్టేషన్ పరిధిలోని కల్పర్ అడవిలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.

# బీజేపీని గెలిపించేది కాంగ్రెస్సే : గులాం నబీ ఆజాద్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి 'డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ' అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు కాంగ్రెస్ పార్టీని చూస్తే విచిత్రమైన భావన కలుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ తీరు చూస్తుంటే కొన్నిసార్లు బీజేపీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుందేమోనని అనుమానం కలుగుతుందని చెప్పారు. పార్టీలో సంస్థాగతమైన మార్పు కోసం గతంలో 23 మంది నేతలు పోరాడారని, కానీ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం వారి మాటలు వినిపించుకోలేదని తెలిపారు. సమస్యలు లేవనెత్తినప్పుడు మేమంతా బీజేపీ భాష మాట్లాడుతున్నామని హైకమాండ్ విమర్శించేదని చెప్పారు. కానీ కాంగ్రెస్ హైకమాండే బీజేపీ గెలుపును కోరుకుంటున్నట్లు తనకు చాలాసార్లు అనిపించిందని అన్నారు. ఈ దేశంలో పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ప్రధాన సమస్యలని గులాం నబీ ఆజాద్ చెప్పారు. కాగా, సుమారు రెండేళ్ల క్రితం ఆజాద్ కాంగ్రెస్ పార్టీని వీడారు. అప్పట్లో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన రాకతో పార్టీ పతనం మొదలైందని మండిపడ్డారు. పరిణతి లేని ఆయన నాయకత్వం వల్లే భారమైన హృదయంతో పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులు తేవాలని, క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తూ కొందరు సీనియర్లు (జీ-23 గ్రూపు) గతంలో సోనియా గాంధీకి లేఖ రాశారు. అది అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఆ నాయకుల్లో ఆజాద్‌తో పాటు కపిల్ సిబల్ తదితరులు ఉన్నారు. కాగా, ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆజాద్.. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ - రాజౌరీ స్థానం నుంచి పోటీ పడుతున్నారు. మరోవైపు పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ కూడా అదే స్థానం నుంచి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. అనంతనాగ్-రాజౌరీలో ఇద్దరు మాజీ సీఎం మధ్య ప్రధాన పోటీ నెలకొననుంది. జమ్ముకశ్మీర్‌లోని ఐదు లోక్‌సభ స్థానాలకు విడివిడిగా ఐదు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు.

# దేశ రక్షణ యువత కల.. అగ్నిపథ్ వారికి అవమానకరం: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : అగ్నిపథ్ మిలిటరీ రిక్రూట్‌మెంట్ పథకంపై మోడీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మంగళవారం తూర్పారపడుతూ, ఈ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయంలో రూపొందించి, సాయుధ దళాలపై రుద్దారని ఆరోపించారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అగ్నిపథ్ మిలిటరీ పథకాన్ని రద్దు చేస్తుందని, పాత శాశ్వత రిక్రూట్‌మెంట్ ప్రక్రియను తీసుకువస్తుందని రాహుల్ ప్రకటించారు. 'అగ్నిపథ్ పథకం భారతీయ సైన్యానికి, దేశాన్ని రక్షించాలని కలలు కనే సాహస యువజనులకు అవమానకరం. ఇది భారతీయ సైన్యం పథకం కాదు. కానీ నరేంద్ర మోడీ కార్యాలయంలో రూపకల్పన జరిగిన పథకం. దీనిని సైన్యంపై రుద్దారు' అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో ఆరోపించారు. 'అమరవీరులను విభిన్నంగా పరిగణించరాదు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసే ప్రతి ఒక్కరికీ అమరవీరును హోదా ఇవ్వాలి' అని ఆయన సూచించారు. 'ఇండియా ప్రభుత్వం ఏర్పడగానే మేముఈ పథకాన్ని రద్దు చేసి, పాత శాశ్వత నియామక ప్రక్రియను తీసుకువస్తాం' అని రాహుల్ తెలిపారు. సాయుధ దళాల్లో సిబ్బందిని స్వల్ప వ్యవధికి చేర్చుకోవడానికి కేంద్రం 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. పదిహేడున్నర ఏళ్లు, 21 ఏళ్ల మధ్య వయో వర్గంలోని యువజనులను నాలుగు ఏళ్ల కాలానికి రిక్రూట్ చేసుకునేందుకు, వారిలో 25 శాతం మందిని మరి 15 సంవత్సరాలపాటు కొనసాగించేందుకు ఈపథకం అవకాశం కల్పిస్తుంది.

# కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది: కెటిఆర్



హైదరాబాద్: ఆదిలాబాద్ అభ్యర్థిని నాలుగు నెలల ముందే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఖరారు చేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బూత్‌స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్ ప్రసంగించారు. ఆత్రం సక్కు లాంటి సీనియర్ నాయకుడు పార్లమెంటులో ఉండాలని, అధికారంలో పోగానే కొందరు తమదారులు వెతుక్కుంటూ వెళ్లిపోయారని, ఆదివాసీ బిడ్డ ఆత్రం సక్కు కష్టాల్లోనూ పార్టీతోనే ఉన్నారని, మంత్రి పదవులు చేపట్టిన వాళ్లు కూడా పార్టీ నుంచి జారుకున్నారని, ఆత్రం సక్కు విలువలు ఉన్న నాయకుడు అని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 120 రోజులైందని, అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారని, కాంగ్రెస్ నాయకులు 420 హామీలు ఇచ్చారని, వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని డైలాగులు కొట్టారని, డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని, ఇప్పటి వరకు చేయలేదని, పంద్రాగస్టు వరకు పూర్తి చేస్తామని రేవంత్ ఇప్పుడు మాట మారుస్తున్నారని కెటిఆర్ ధ్వజమెత్తారు. జనం వీపుసాపు చేస్తారని మళ్లీ పంద్రాగస్టు అంటున్నాడని, రుణమాఫీ కావాలంటే గులాబీ జెండాకే ఓటేయాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెట్టాలని, లంకెబిందెలు ఉన్నాయనుకొని వచ్చానని రేవంత్ అంటున్నాడని, అర్ధరాత్రి లంకె బిందెల కోసం తిరిగేదెవరు? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడే మాటలేనా?, రైతు బంధు అడిగితే చెప్పుతో కొడతానని ఒక మంత్రి అంటున్నాడని, కెసిఆర్ పాలనలో రూ.70 వేల కోట్లు రైతు బంధు సాయం చేశామని, టింగు టింగుమంటూ రైతు బంధు డబ్బులు అకౌంట్లో పడేవని, మే 13న రైతులు చెప్పులు తీసి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో టైమ్‌కి విత్తనాలు, ఎరువులు వచ్చేవని, బిఆర్ఎస్ హయాంలో కడుపునిండా నీళ్లు ఇచ్చామని, కాంగ్రెస్ వచ్చింది కరువును తెచ్చిందని మండిపడ్డారు. మళ్లీ కరెంటు కోతలు... మంచి నీళ్లకు గోస వచ్చిందని, ఆసిఫాబాద్ మన్యంలో కూడా ఇంటింటికి తాగు నీరు అందించామని, ఒకనాడు మంచం పట్టిన మన్యం అని వార్తలు వచ్చేవని, గత పదేళ్లలో ఆ వార్తలు బంద్ అయ్యాయని, నీళ్ల కోసం మళ్లీ దేవులాడుకునే పరిస్థితి వచ్చిందని ధ్వజమెత్తారు.

# బస్తర్‌కు హెలికాప్టర్లలో... పోలింగ్ సిబ్బంది తరలింపు



బీజాపూర్ /సుక్మా: ఛత్తీస్‌గఢ్‌లోని నక్సలైట్ ప్రభావిత బస్తర్ లోక్‌సభ నియోజవకవర్గానికి హెలిపాక్టర్లలో పోలింగ్ సిబ్బందిని తరలించే ప్రక్రియ గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య మంగళవారం ప్రారంభమైంది. బస్తర్ నియోజకవర్గంలో ఏప్రిల్ 19న తొలి దశలో పోలింగ్ జరగనున్నది. బీజాపూర్, సుక్మా జిల్లాలలోని సున్నిత ప్రాంతాలలోగల పోలింగ్ కేంద్రాలకు ఇవిఎంలు, పోలింగ్ సిబ్బందిని తరలించే ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. బస్తర్ లోక్‌సభ నియోజకవర్గానికి దక్షిణ భాగంలో ఉన్న బీజాపూర్, సుక్మా జిల్లాలలో గతంలో ఎన్నికల సందర్భంగా భద్రతా సిబ్బందిపై నక్సల్స్ దాడులు జరిపిన ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. బీజాపూర్‌లో లోక్‌సభ ఎన్నికల కోసం మొత్తం 245 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో మారుమూల ప్రాంతాలలో ఉన్న 99 కేంద్రాలను సురక్షిత ప్రాంతాలకు మార్చినట్లు బీజాపూర్ కలెక్టర్ అనురాగ్ పాండే మంగళవారం తెలిపారు. 76 పోలింగ్ బృందాలను వారి గమ్యస్థానాలకు హెలికాప్టర్లలో తరలించే ప్రక్రియ బీజాపూర్ జిల్లా ప్రధాన కార్యాలయంలో మంగళవారం, పోలింగ్‌కు 3 రోజుల ముందు ప్రారంభమైందని ఆయన చెప్పారు. పోలింగ్ బృందాలు తమ గమ్యస్థానాలకు పోలింగ్ ముందు రోజు చేరుకుంటాయని, ఆ రోజు సమీపంలోని భద్రతా దళాల స్థావరంలో బస చేస్తాయని కలెక్టర్ చెప్పారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు పాండే తెలిపారు. బీజాపూర్ జిల్లాలో ఎన్నికల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, గాలింపు చర్యలను ఉధృతం చేశామని జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. పొరుగున ఉన్న సుక్మా జిల్లాకు పోలింగ్ బృందాలను పంపించినట్లు మరో అధికారి చెప్పారు. సుక్మా జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి హెలికాప్టర్లలో 27 పోలింగ్ బృందాలను, ఇవిఎంలను మంగళవారం తరలించినట్లు ఆయన చెప్పారు. సుక్మా జిల్లాలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 42 పోలింగ్ కేంద్రాలకు హెలికాప్టర్ల ద్వారా పోలింగ్ సిబ్బందిని తరలిస్తున్నట్లు సుక్మా జిల్లా కలెక్టర్ హరీశ్ తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com